
13.3.1982

వెల రూ. 1-25



# సినిమా పత్రిక


ఇది నిజమేనా ?!
ఏదో తమిళ పత్రిక అంటే విన్నాను !
వార్తలవి. ఇప్పుడు తెలుగులో చాలా వున్నాయ్.
మరయితే తెలుగు సినిమాలు నీకు ఎక్కువగా లేవు ఎందుచేత ?
అది నిజమే !
తమిళం మళయాలంలో నీకు చాలా వున్నాయి చిత్రాలు. నీకు తెలుగు సరిగ్గా రాదుట కదా !
రాదు ఇపుడిపుడే నేర్చుకుంటున్నా !
అయితే ఇక తెలుగులో నటిస్తావన్న మాట !
విడుదలకు రెండు మూడు నే నటించిన తెలుగువి రెడీగా వున్నాయిగా !
సావిత్రి, సుబ్బారావుకి కోపం వచ్చిందిల్లో సువ్వు గొప్పగా నటించావు అంటున్నారు.
అభిమానులందరికీ థాంక్స్.
తమిళం, మళయాలంలో యాభయిపైన సినిమాల్లో నటించావు. అయినా అందరి తారల్లా కాకుండా ఇంత స్లిమ్‌గా వుండడానికి కారణం, ప్రత్యేకత నీలో ఏవన్నా వున్నాయా ?!
దీనికి ప్రత్యేకమైన రహస్యం అంటూ ఏం లేదు. అయినా నీకు తెలియందేవుంది ?!

# సినిమాపత్రిక

## బాంబేడయింగ్

# అందాలపోటీ

ఈ అందాల పోటీకి సినిమాలకు బొత్తిగా సంబంధం లేదు. (నిర్మాతలు ఎవరయినా ముందుకు వచ్చినా పాల్గొన్నవారి ఇష్టాఇష్టాలపైననే ఆధారపడి వుంటుంది.)

ఈ పోటీ కేవలం అందాల పోటీ మాత్రమే. ఈ పోటీలో యువతీయువకులంతా ఉత్సాహంగా పాల్గొనాలని మా విజ్ఞప్తి.

మాకు వచ్చిన ఫోటోలలో పోటీకి అర్హమైన ఫోటోలను వారం వారం ఈ క్రింద ప్రచురిస్తాం.

## పాఠకులూ న్యాయనిర్ణేతలే.

ఈ పోటీకి మొదటి న్యాయనిర్ణేతలు పాఠకులే.

ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో పాఠకులు మార్కులు వెయ్యవలసి వుంటుంది. మొత్తం మార్కులు 100 అయితే, పాల్గొంటున్న ఈ ఇదరికీ ఎన్ని మార్కులు ఇవ్వవచ్చునో? ఈ కూపన్‌లో వేసి అడ్రస్‌తో సహా పూర్తిచేసి పంపించాలి.

అందాలపోటీ కార్యక్రమం రోజున, 'ప్రత్యక్షంగా చూసి మార్కులు వేసిన న్యాయమూర్తుల మార్కులతో. ఈ మార్కులు సమానంగా వచ్చినా, దగ్గర దగ్గరగావున్నా, ఆ పాఠకులకు 3 మంచి బహుమతులు వుంటాయి. పాఠకులంతా ఉత్సాహంగా పాల్గొని ఈ పోటీని కూడా జయప్రదం చెయ్యగోర్తాము.



5. యన్. వి రమణారావు (ఒంగోలు)



6. డి. విధేయరాణి (భువనగిరి)

ఇక్కడ కత్తిరించండి.

**సినిమాపత్రిక - బాంబేడయింగ్**

**అందాలపోటీ**

**పాఠకుల మార్కులు**

| | మార్కులు 100 |
|---|---|
| 5. యన్.వి.రమణారావు ______ | |
| 6. డి.విధేయరాణి ______ | |

పేరు ______________________

అడ్రసు ______________________

______________________

ఇక్కడ కత్తిరించండి.

ఎడిటర్
పబ్లిషర్
టి. చంద్రశేఖరరెడ్డి

డెప్యూటీ ఎడిటర్
సి. కనకాంబరరాజు

చీఫ్ రిపోర్టర్
మోహన్‌కుమార్
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
పి. శేషగిరిరావు
సర్క్యులేషన్ మేనేజర్
ఎ. వి. యల్. నరసింహారావు

ఆంధ్రభూమి
సినిమా పత్రిక
పోస్టు ద్వారా
సంవత్సర చందా రు. 67.00
ఆరు నెలలకు రు. 33.80.

అడ్రసు
36, సరోజినిదేవి రోడ్డు
సికిందరాబాదు 500 003
ఫోన్ : 76346

మద్రాసు ఆఫీసు
46, హబిబుల్లారోడ్డు
టి. నగర్, మద్రాసు 600017

విజయవాడ ఆఫీసు
28_8_2 కాంగ్రెస్ ఆఫీసురోడ్డు
విజయవాడ 520002
ఫోన్: 63585

ఆంధ్రభూమి
సినిమా పత్రిక

సంపుటి 1 13-3-1982 సంచిక 12

## అవార్డు చిత్రాలు

చిత్రోత్సవాలు, చలన చిత్రాలకు బహుమతులు ప్రభుత్వ స్థాయిలో ఒక 'ఫార్సు'గా వుంటున్నాయి.

ఒక కార్పొరేషన్ అధీనంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ— బాధ్యతాయుతంగా వుండటంలేదని గత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి.

ఈ ఏప్రిల్‌లో జాతీయ స్థాయిలో చలన చిత్రాలకు బహుమతి కార్యక్రమం వుంది. ఈ కార్యక్రమానికి అప్పుడే ముమ్మరంగా ఏర్పాట్లు కూడా కొనసాగుతున్నాయి.

ప్రభుత్వం ఇచ్చే బహుమతులు కొన్ని వర్గాలను సంతృప్తి పరచడం తప్పితే సర్వజనామోదం పొందలేక పోడానికి కారణం గిరిగీసుకున్న విధానాలే!

కళ కళ కోసమే అనే పద్ధతి ఈ ఎంపికలో వుండటం లేదు. మన దేశంలో జనం ఆమోదించిన చిత్రానికి బహుమతి రాదు. బహుమతి వచ్చిన చిత్రాన్ని జనం ఆదరించరు. ఇదీ పద్ధతి!

అందుచేత, ప్రభుత్వానికి నచ్చే చిత్రాలనే ఈ చిత్రోత్సవాలకు పంపడం కద్దు!

ప్రభుత్వం ఇచ్చే బహుమతులను ఆశించి పబ్లిసిటీలను ఉద్దేశించి ఏ నిర్మాతా చలన చిత్ర నిర్మాణానికి పూనుకోడు. లక్షల్లక్షలు ఖర్చు పెట్టే నిర్మాత గిట్టుబాటు అవుతుందా లేదా అనే ముందుగా ఆలోచిస్తాడు. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం విజయవంతమవుతుంది. ఆ చిత్రం ప్రభుత్వానికి నచ్చదు. అవార్డు రాదు!

మరో ముఖ్య విశేషం ఏమిటంటే—సెన్సారు అయిన చిత్రాలకే ఈ ఉత్సవంలో పాల్గొనడానికి అర్హత వుంటుంది. సెన్సారయిన చిత్రాలలో ఇక సారం ఎక్కడుంటుంది?

సెన్సారు నిబంధనల మేరకు చిత్రాలన్నీ ఒకేస్థాయిలో వున్నప్పుడు, నిర్మాతకు స్వేచ్ఛ లేనప్పుడు అవార్డు చిత్రాలను ప్రత్యేకించి పేర్కొనడంలో అర్థం ఏముంది?

అవార్డు చిత్రాలు ప్రభుత్వానికి పబ్లిసిటీ కోసమా? ప్రజలకోసమా?

టి. చంద్రశేఖరరెడ్డి

## ఈ వారం విశేషాలు




* హీరోయిన్‌కి కావలసిన అందచందాలు నాలో వున్నాయి —రాధ 39



* నేను చూసిన మొదటి సినిమా నాకేం అర్థంకాలేదు. —జయసుధ 22



* కథానాయికని కావాలని కోరుకోలేదు —సూర్యకాంతం 20

ముఖ చిత్రం—రాజ్యలక్ష్మి  బాక్ కవర్—శోభన్‌బాబు
ఫొటోలు: సంతోష్‌కుమార్

* మంచి సంగీతానికి మంచిరోజులొస్తాయి 32
—ఎస్. రాజేశ్వరరావు 18
* రాధిక క్లోజప్ 16
* బొంబాయి సినిమా 8
* తారలతో సెట్స్‌పైనా బయటా! 23
* వెండితెర వెనుక 15
* జవాబులు-జవాబులు 21
* నో కామెంట్ 26
* స్టూడియో సంచారం 36
* ఫిల్మోత్సవ్
* సినీ పరిశ్రమకు వచ్చిన తరువాత మనసు చంపుకుని 12
మాట్లాడవలసి వస్తోంది —సరిత 42
* న్యూస్‌రీల్ 43
సినిమాపత్రిక పజిల్
కరెక్ట్ సొల్యూషన్


## వచ్చే వారం

* నా చిత్రాన్ని సెన్సార్ చెయ్యడంలేదు ఉరి తీస్తున్నారు —మాదాల రంగారావు





* కష్టానికి తగిన ఫలితం దొరకడంలేదు అందుకే తెలుగు చిత్రాల్లో నటించడం లేదు —తాప్సీరి రామేశ్వరి



—చిత్రనిర్మాణంలో స్పీడుతోపాటు క్వాలిటీ కూడా పెరగాలి — దుక్కిపాటి మధుసూధనరావు

# తారలతో సెట్స్‌పై అటూ యిటూ!

మోహన్‌కుమార్



పద్మినితో భానుమతి

"ఎంత తొందరగా ప్రారంభించాలనుకున్నా— స్వంత స్టూడియో. పదకొండు అయిపోతోంది" అన్నారు నవ్వుతూ, పద్మశ్రీ డాక్టర్ భానుమతీ రామకృష్ణ, భరణీ స్టూడియోలోని 'భక్త ధృవ — మార్కండేయ' సెట్లో.

## పిల్లలతో....

"మొదట యీ చిత్రాన్ని పెద్ద వాళ్ళతో తీయాలనుకున్నాను. కాని, కన్నడంలో ఎవరో తీస్తున్నారని తెలుసుకుని ఆ ప్రయత్నం విరమించుకున్నాను. తర్వాత పిల్లలతో, హైదరాబాద్‌లో కమలాకర కామేశ్వరరావుగారి దర్శకత్వంలో నిర్మించాలనుకున్నాను. పిల్లలతో ఒక చిత్రం— అందులోనూ పౌరాణికం తియ్యాలంటే ఎంతో ఉత్సాహం, ఓపికవుండాలి. కామేశ్వరరావుగారికి యితర చిత్రాలుండడంవల్ల పిల్లలతో శ్రమ తీసుకుని ఉత్సాహంగా చేయించే వయసు ఆయనది కాదు గనుక— దర్శకత్వపు బాధ్యతలను నేనే చేపట్ట వలసివచ్చింది

## స్క్రిప్టుకూడా తనే!

శ్రీమతి భానుమతీ రామకృష్ణ స్క్రిప్టుకూడా తనే రూపొందించినట్లు చెబుతూ— 'పౌరాణికం కాబట్టి భాష జాగ్రత్తగా వుండాలనుకొని చక్కని రైటర్స్‌కోసం ప్రయత్నించాను. సరైనవారెవరూ లభించనందువల్ల, రచనా వ్యాసంగంలో నాకున్న అనుభవాన్ని పురస్కరించుకొని యీ చిత్రానికి 'మాటలు' కూడా నేనే రాశాను. పిల్లలకూ, పెద్దలకూ అర్థమయ్యే సులభశైలిలో రాయడం జరిగింది 1974 లో అనుకొన్న సబ్జెక్ట్. ఏడేళ్ళ తర్వాత యిపుడు ప్రారంభించాను" అన్నారు.

## ధృవుడుగా 'బేబీ వంశీకృష్ణ'

ఈ 'భక్తధృవ—మార్కండేయ' చిత్రంలో ధృవుడుగా బేబీ వంశీకృష్ణ మార్కండేయగా బేబీ పింకీ (బొంబాయి) నటిస్తున్నారు. ధృవుడి కేరెక్టర్ ప్రధానంగా అల్లబడిన యీ చిత్రకథలో ధృవుడిగా బేబీ వంశీకృష్ణ అద్భుతంగా నటిస్తున్నదని, వయసుకు మించిన నటన కనపరచి ముగ్ధుల్ని చేస్తున్నదని— యీ చిత్రంలో ఆ పాపకు తప్పకుండా అవార్డు రాగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు, భానుమతి.

మాస్టర్ రవిశంకర్ (పి. జె. శర్మ కుమారుడు) నారదుడు, మాస్టర్ బాబు ఉత్తానపాదుడు, మాస్టర్ ఆనంద్ ఇంద్రుడు, మూర్తి (మాధవపెద్ది సత్యం కుమారుడు), ఈశ్వరుడు, బేబీ రోహిణి సురుచి, బేబీ సుధ సురుచి తల్లి, బేబీ రాణి యముడు, మాస్టర్ సురేష్ ఉత్తముడు, బేబీ కవిత కామెడీ వేషంలోను, బేబీ శోభన సునీతిగాను, బేబీ భాగ్యలక్ష్మి మరుద్వతిగాను నటిస్తున్నారీ చిత్రంలో.

## 13 ఏళ్ళకే తల్లులయిన పిల్లలు!

బేబీ వంశీకృష్ణ, బేబీ పింకీ తప్ప— యీపైన పేర్కొన్న వారంతా 13 ఏళ్ళ ప్రాయంలోని వారే! ఇందులో పాల్గొంటున్న ఆడపిల్లల్ని గురించి చమత్కరిస్తూ "13 ఏళ్ళ అమ్మాయిలంతా అపుడే మదర్స్ అయిపోయారు" అన్నారు భానుమతి.

ఈ చిత్రంలో సునీతిగా నటిస్తున్న బేబీ శోభనను తొలిసారిగా

బేబీ శోభన, బేబీ వంశీకృష్ణలకి సూచనలిస్తున్న భానుమతీ రామకృష్ణ





భానుమతి, బేబీ రోహిణీ, బేబీ వంశీ కృష్ణ.

తెరకు పరిచయం చేస్తున్నారామె. ఈ అమ్మాయి ఒకనాటి ప్రముఖ నటి పద్మిని మేనకోడలు. చదువు కుంటున్నది. చిత్రస్వామినాధన్ వద్ద నాట్యంలో శిక్షణ పొందుతున్నది.

**సుమధురం-సంగీతం !**

భరణీ సంస్థ నిర్మించే చిత్రాలకు సంగీత దర్శకత్వం ఎవరు వహించినా, అందులో భానుమతి గారి చేయివుంటుంది.

ఈ చిత్రానికి యస్ రాజేశ్వర రావు సంగీత దర్శకత్వం వహిస్తున్నారు. రాజేశ్వరరావు - భానుమతిగార్ల కాంబినేషన్‌లో వచ్చిన చిత్రాలన్నీ మ్యూజికల్ హిట్స్ అయ్యాయి. "ఈ చిత్రంలోని పాటలుకూడా చాలా చక్కగా వచ్చాయి. ఇందుకోసం రాజేశ్వర రావుగారూ, నేనూ ఎంతో కృషి చేశాం" అన్నారు భానుమతీ రామకృష్ణ.

ఇందులో ఎనిమిది పాటలు, మూడు పద్యాలు, రెండు శ్లోకాలు వున్నాయి. పాటలను ఆరుద్ర, వేటూరి, కొసరాజు, సి. నారాయణ రెడ్డి, శారదా అశోకవర్ధన్ గారు

## మార్చి 15 కి రెడీ

ఇంతవరకూ యీ చిత్రం ముప్పాతికభాగం పూర్తి అయిందనీ, మార్చి 15 నాటికి మొత్తం షూటింగ్ పూర్తివుతుందనీ.

'లక్ష్మీచిత్ర' ద్వారా ఏప్రిల్‌లో విడుదల చేయాలనుకుంటున్నామనీ శ్రీమతి భానుమతి చెప్పారు.

❀ ❀ ❀



బేబీ రోహిణి బేబీ వంశీకృష్ణ 'భక్తధృవ మార్కండేయ'


## కనుక్కోండి చూద్దాం-4




ఈ ఫోటోలో నలుగురు నటులున్నారు. తలలు మారిపోయాయి. అసలు వ్యక్తుల పేర్లను వరసగా రాయండి. కరెక్టుగారాసినవారి పేర్లు సినిమా పత్రికలో ప్రచురిస్తాం.

—ఎడిటర్

"చాదులోను, కూరల్లోను కరివేపాకు ఉపయోగిస్తారు పరిమళం కోసం. భోజనం చేస్తున్నప్పుడు దానివల్ల ఉత్పన్నమయిన పరిమళాన్ని అసంకల్పితంగా ఆస్వాదిస్తూనే కరివేపాకుని తీసి పారేస్తున్నాం" అంటారు మాడా. చిత్రపరిశ్రమలో కమెడియన్ విలువ ఎలాంటిదో చెపుతూ.



# కమెడియన్ జీవితం కరివేపాకులాంటిది — మాడా

### ఇన్‌స్పిరేషన్

"మీనటనకు ఇన్‌స్పిరేషన్ యిచ్చిన నటులు ఎవరు?"

"ఈనాడు నాకు కమెడియన్ ముద్ర పడిందంటే రేలంగి, రమణారెడ్డిలాంటినటులే కారణం. వారే నాకు యిన్‌స్పిరేషన్. నాకు ఎప్పుడు ఎక్కడ సన్మానాలు జరిగినా, కామెడీకి నుడికారం చుట్టిన వారిద్దరికీ ఆ సన్మానం జరుగుతున్నట్టు భావిస్తాను."

"రేలంగిగారి యిన్‌స్పిరేషన్‌తో నటులయిన మీరు, వారిలా నటించడానికి ఎప్పుడైనా ప్రయత్నించారా?"

"వాళ్ళు నటించిన ఎత్తులకు నేనూ నటించాలనే ఆశ వుంది. కాని అది అందని పండుకు అర్రులు చాచినట్లు అవుతుంది. ఫరవాలేదు ఆయనలా చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్న పేరు దక్కితేచాలు అదే పదివేలు"

"లారెల్ హార్డీలకు బంగారు పతకం తగిలించారు-కారణం ఏమిటి?"

"అది నేను మలేషియా తెలుగు సభలకు వెళ్ళినప్పుడు నాకు బహూకరించినది. ప్రపంచ హాస్యనటులుగా పేరు పొందిన ఆ జంటకు, కామెడీమీద నాకు వున్న గౌరవానికి చిహ్నంగా దాన్ని చంద్రునికో నూలుపోగులా వారికి అలంకరించాను"

### రేలంగి గారిలా

"రేలంగి గారిని గుర్తు చేసుకుంటూ నటించిన సందర్భాలు ఏమైనా వున్నాయా?"

"ఇటీవల విడుదలయిన 'చట్టానికి కళ్ళులేవు' చిత్రంలో హెడ్ కానిస్టేబుల్‌గా నటించాను. షూటింగ్ జరుగుతున్నప్పుడు రేలంగిగారి పోలీసువెంకటస్వామి పాత్ర గుర్తు తెచ్చుకుంటూ నటించాను.

### కధానుగుణంగా కామెడీ

"తెలుగు చిత్రాల్లో హాస్యం అవసరానికి ఉపయోగించుకునే విధంగా కాకుండా, కథాగమనానికి, కథానుగుణ్యంగా కామెడీని వినియోగిస్తే-ప్రేక్షకులకు వినోదాన్ని యిచ్చినట్టు ఉంటుంది, హాస్యనటుడికి ప్రాధాన్యం యిచ్చినట్టు ఉంటుంది" అంటారు మాడా.

మాడా ప్రస్తుతం "ప్రేమ నక్షత్రం" "కోరుకున్న మొగుడు" "డాక్టర్ - సినీయాక్టర్" మొదలయిన పలు చిత్రాల్లో నటిస్తున్నారు. ❋

## కనుక్కోండి చూద్దాం - 2 ఫలితం


1. రావుగోపాలరావు    2. శరత్‌బాబు

ఈ ఇద్దరు నటులను సరిగ్గా గుర్తించిన వారి పేర్లు ఈ క్రింద ప్రకటిస్తున్నాము

1. ఓ. ఈశ్వరి (సూర్యాపేట) 2. ఎ. బాపినీడు (తణుకు) 3. వి. విజయకుమార్ (విశాఖపట్నం) 4. రాజా (హైద్రాబాద్) 5. డి. హరిబాబు (గుంటూరు) 6 ఎస్ భోసెట్టి (బొల్లాంద) 7. హెచ్ యస్. వి. రాంబాబు (తణుకు) 8. టి. శశాంక్, వి. క్రాంతి (కాకినాడ) 9 కె. కృష్ణమూర్తి (విజయవాడ) 10 కె. నాగేశ్వరరావు (ఒంగోలు) 11 కె. శివరామప్రసాదరావు (ఇంకొల్లు) 12 బి సుదర్శనరావు (నిజామాబాద్) 13 పి.వి. రావు (అనకాపల్లి) 14 జి. నిరంజన్ ప్రసాద్ (హైద్రాబాద్) 15. జి. పద్మ (కలాసిగూడ) 16. కె. శ్రీరాములు (బాన్సువాడ) 17. వై. హేమసుందర్రావు (దోర్నకల్) 18 ఎస్కే. హుసేన్ (చిట్యాల) 19. యం. వెంకటేశ్వర్లు (పొన్నూరు) 20 భారతి రంగారావు (చిత్తూరు) 21. జి సుబ్బలక్ష్మి (చీరాల) 22 యం. మూర్తిశ్రీ (శ్రీకాకుళం) 23. ఎ. భాస్కర్ (హైద్రాబాద్) 24. కె. సద్గుణా రెడ్డి (పీలేరు) 25. వై శారద (గుంటూరు) 26. యం. డి. ఖాదర్ బాబా (తెనాలి) 27. యం. సుజాత (న్యూనల్లకుంట) 28. యం. వెంకటేశం (మెదక్) 29 టి. శ్రీరామకృష్ణ (కూకట్‌పల్లి) 30. ఎస్. కె. శశిభాను (కర్నూలు) 31. పి వెంకటేశ్వరరావు (వరంగల్) 32. ఎన్. రజని (హైద్రాబాద్) 33. ఎన్. నాగేశ్వరరావు (హుంకుంపేట) 34. బి ఉదయలక్ష్మి (జగ్గయ్యపేట) 35 శ్యామ్ (హనుమకొండ) 36 మోతుకూరి వీరయ్య (ఖమ్మం) 37. వై. హేమబిందుప్రియ (సికింద్రాబాద్) 38. యం. వి యస్. ప్రసాద్ (గుంటూరు) 39. శ్యాంసన్ (నారాయణపేట) 40 ఎ. విజయకుమార్ (నాగర్ కర్నూల్) 41. జి.సత్యనారాయణ(నంద్యాల) 42. 43 కె యస్. ఆర్. సత్యప్రసాద్ (తెనాలి) 44 పి సత్యనారాయణ (నిజామాబాద్) 45. జి సాయికృష్ణప్రసాద్ (విజయవాడ) 46 బి. రఘునాధన్ (కమలాపూర్) 47 పి మహేష్ బాబు (విశాఖపట్నం) 48. వి. వెంకట్రావు (విశాఖ) 49. మూడెడ్ల మధుసూదన్ (బెజ్జోరా) 50. భాస్కర్రావు (చీరాల) 51. సంజీత్‌సింగ్ (కరీంనగర్) 52. సి ఓబులేశ (ప్రొద్దుటూరు) 53. కె. రమేష్ (విశాఖపట్నం) 54. జె. వి. సుబ్బయ్య (నల్లకుంట) 55. వై. ఎ. సారధి (చిలకలూరిపేట) 56. జె శ్రీనివాసరాజు (గుంటూరు) 57. యం. రాజగోపాలం (భీమవరం) 58. మున్వర్ అలి (పొన్నూరు) 59. సుజాత (మార్టేరు) 60 టి. మన్‌మోహన్ (నిజామాబాద్) 61. జి. శ్రీధర్ (నిజామాబాద్) 62. ఎ మధు (నిజామాబాద్) 63. పి. డి. ఆర్. కె. వెంకటేశ్వరరావు (ఈస్ట్ విప్పర్రు) 64. కె. బుచ్చిబాబు(కరీంనగర్) 65. పి. రమణారెడ్డి (ఈదులగొట్టెపల్లి) 66 యస్ శ్రీనివాస బాలాజీ (గుంటూరు) 67. పి. గోపీకిశోర్ (విశాఖ) 68. జి. సునంద (జగ్గయ్యపేట) 69 డి మల్లికార్జునరావు (రాజమండ్రి) 70. సి. హెచ్ మురళీకృష్ణ (కూనవరం) 71. డి. శ్యామ్ (కలాసిగూడ) 72 సి. హెచ్ ఆనంద్ (ఏలూరు) 73. ఎస్.కె. షాజనమ్ (రాపూరు) 74. టి. రమాదేవి (మొగిలిచర్ల) 75. ఎ. సరోజ (విజయవాడ) 76. యం పార్థసారధి (వరంగల్) 77 బి యస్. ప్రసాద్ (ధవళేశ్వరం) 78. పి. నాగేశ్వరరావు (మండపేట) 79. యం. మనోహర్ (సిరిసిల్లా) 80. బి. మణిసౌమిత్రి సుకుమారి (విశాఖపట్నం) 81 సి. జగన్మోహన్ (నెల్లూరు) 82.జి.సుదర్శనం (హైదరాబాదు) 83. వి హరికిషన్ (విజయవాడ) 84. ఆర్. పాపారావు (ఈస్ట్ విప్పర్రు) 85. యం. సరళాదేవి (గట్టెంగుంటపాలెం) 86. పి.వి.ఆర్ మూర్తి (విశాఖపట్నం) 87 సి.కల్పన (శివాడిగూడ) 88. బి. తిరుపతి (సారంగపూర్) 89. కె. సురేష్ కుమార్(కడప) 90. శశిప్రసాద్ (భువనగిరి) 91. పి. గంగాధర (బళ్ళారి) 92 యం. వెంకట సుబ్బారావు (హైదరాబాద్) 93. కె. హిమబిందు (కర్నూలు) 94. ఎన్. నరేందర్ (హుసకొత్తూర్) 95. ఎన్. రామకృష్ణమూర్తి (కర్నూలు) 96. పి. భానుమూర్తి (చిత్తూర్) 97. కె. అంజలి (నారాయణఖేడ్) 98. కె ఎస్. ఆర్. (బాన్సువాడ) 99 ఎస్ గంగయ్య (కొత్తపల్లి) 100. ఆర్. నవీన్‌కుమార్ (సిరిసిల్లా) 101. ఎన్. అనూరాధ (హైద్రాబాద్) 102. ఎ. రమేష్ కుమార్ (విజయవాడ) 103. యం.డి. నవాస్‌ఖాన్ (నంద్యాల) 104. పూరేరమేష్ (మర్రిగూడ) 105. కె. గుణశేఖర్ (చిత్తూరు) 106. కె. రామకృష్ణ (చీరాల) 107. నాగోటి పూర్ణిమ (బెంగుళూరు) 108 పిన్నింటి శ్రీరాంరెడ్డి (నెల్లుట్ల) 09. యం. నాగార్జున (పామిడి) 110. ఆర్. రాములు (జనగాం) 111. బి. నర్సింగ్‌రావు (హైద్రాబాద్) 112. యం. మోహన్ (మెదక్) 113. జి. జగన్మోహన్రావ్ (విజయవాడ) 114. పి. కేశవులు రెడ్డి (చిత్తూరు) 115. సి హెచ్. కృష్ణప్రసాద్ (ఒంగోలు) 116. బి సతీష్‌కుమార్ (కాజీపేట) 117. ఆర్. పురుషోత్తం (మిర్యాలగూడ) 118. గోవింద కృష్ణ (అనకాపల్లి) 119. డి. రాములు (వరంగల్) 120. టి. గోవర్ధన్ (నల్గొండ) 121. ఆర్. వి. గాయత్రీదేవి (హైద్రాబాద్) 122. డి. రేవతి (వరంగల్) 123 ఎస్ వెంకటరమణ (విజయవాడ) 124 డి. మురళీధర్ (నిజామాబాద్) ❋


స్మిత

# ఫ్లాష్ బాక్ — సరిత



## 6

దానిఫలితం ఏమిటో తెలుసా? ఎనిమిది నెలలు ఎక్కడా వర్క్ చెయ్యలేదు. అంటే బయట సినిమాలెక్కడా చెయ్యలేదు. 'గుప్పెడు మనసు' చిత్రంలో మాత్రం నటిస్తున్నానప్పుడు.

ఏది ఏమైనా ప్రాస్టిట్యూట్ పాత్రను ధరించకూడదని పట్టుదలగా వుండిపోయాను. ఆ పాత్రను మళ్ళీ వేసివుంటే, అదే వైపుగానే పాత్రలు వస్తాయేమోనని ఫీలయ్యాను. అలా పట్టుదలగా వుండడం ఎంతో మంచిదయింది. లేకపోతే, యిప్పుడెక్కడ వుండేదాన్నో!

ప్రాస్టిట్యూట్ రోల్ అయితే మాత్రం—చెయ్యకూడదన్నది నా పాయింట్ కాదు. ఆ పాత్రా చాలా కష్టమైనదే వేసుకున్న బట్టల్లోనూ నటనలోనూ అంత ఫ్రీగా వుండడం కుదరదు. ఆ వైపులోనూ ఒక మంచి క్యారెక్టర్ వస్తే ఒప్పుకోవచ్చు.

'మనోరంజన్' లో జీనత్ అమన్, 'మౌసమ్' లో షర్మిలా టాగోర్ మొదలగువారు యిదొక ఛాలెంజింగ్ రోల్స్‌లా తీసుకోవచ్చు. కానీ ఒకేలాంటి బ్రాండ్ అవకూడదనే నా భయం.

1979 లో నాకు వచ్చిన క్యారెక్టర్స్‌లో అతిముఖ్యమైనది 'గుప్పెడు మనసు' చిత్రంలోని పాత్ర. అందులో నేను చాలా చిన్నపిల్లని. 'మరోచరిత్ర' లో కన్నా మరీ చిన్నపిల్లని. స్కూల్ పిల్లలా యూనిఫాం వేసుకునేదాన్ని. సగం చిత్రం తర్వాత కాలేజీ అమ్మాయిలా చీరకట్టాను.

నేను నటించిన మొదటి వర్ణ చిత్రం "గుప్పెడు మనసు." అప్పుడు నేనెంత థ్రిల్లింగా ఫీలయ్యానో మీకు తెలుసా?

కలర్‌లో ఆ చిత్రాన్ని చూస్తున్నప్పుడు దిగ్భ్రమచెందాను.

తప్పుతాళంగల్, మరోచరిత్ర- ఆ రెండు చిత్రాలు బ్లాక్ అండ్ వైట్ పిక్చర్స్. "గుప్పెడు మనసు" కలర్ చిత్రంలో నన్ను చూసుకున్నప్పుడు,


"అరె! ఎంత అందంగా వుంది. నేనుకూడా తెల్లగానే వున్నానే" అనుకుంటూ చాలా థ్రిల్లింగ్‌గా ఫీలయ్యాను.

నాటి అభిలాషకి నేటి సరితకి చాలా తేడా వుంది. అభిలాషగా వున్నప్పుడు ఇన్‌కంటాక్స్‌కు స్పెల్లింగ్ కూడా తెలియదు. సరిత అయినప్పటినుండి ఆర్టిస్టుకు మేకప్పుకూ ఎలా అవినాభావ సంబంధం వుందో అలాగే ఇన్‌కంటాక్స్‌తో కూడా సంబంధం వుంది. సరిత ఒక ఇన్‌కంటాక్స్ అసెస్సీ. ఆ గొడవలేవీ అభిలాషకు లేవు. తెలియవు కూడా

సరిత అభిలాషగా వున్నప్పుడు చాలా లావు. స్కూల్లో అందరూ 'షార్టీబన్ బటర్ జాం' అని పిలిచేవారు. ఇష్టం వచ్చినట్లు తినేది అభిలాష. పథ్యం తింటున్నట్లు చాలా జాగ్రత్తగా తూచి తూచి తింటుంది సరిత. రాత్రి తొమ్మిది గంటలకల్లా పడుకునేది అభిలాష. డే అండ్ నైట్ పని చేస్తుంది సరిత

మద్రాసులోవుంటే షూటింగ్, డబ్బింగ్ అంటూ మార్చి మార్చి పని చేయడంవల్ల పడుకోడానికి రాత్రి రెండు గంటలవుతుంది. కొన్నిసార్లు ఉదయం ఐదుగంటల వరకూ కూడా వర్క్ చేసింది సరిత. అభిలాషకు సాయంత్రం ఆరు నుండి పది గంటల వరకు చదువు సంధ్యలు. తర్వాతేం చేస్తుంది. హాయిగా పడుకోవడం తప్ప! నాటికీ నేటికీ ఆనందం ఒక్కటే. నా బాధేమిటంటే, ముందుకన్నా నాకిప్పుడు చాలా

## సినిమా పాటకార్టూన్




ఎప్పుడెప్పుడని ఎదురుచూశాయి నా కళ్ళు!
నిన్ను చూశాక మరచిపోయాను నా ఒళ్ళు! -యం. గోపి

తక్కువ మంది ఫ్రెండ్స్ వున్నారు. స్కూల్ డేస్‌లో బోలెడు ఫ్రెండ్స్ వుండేవారు. నిజమైన స్నేహితురాళ్ళు వారు. ఇప్పుడలా గాదు. ఏం మాట్లాడాలో ఏం మాట్లాడకూడదోనని భయం. భయంతోనే మాట్లాడవలసి వస్తుంది. ఫ్రీగా మాట్లాడం కుదరడంలేదు. మనస్సును అర్థంటుగా పాలీష్ చేసుకుని, కృత్రిమంగా మాట్లాడవలసి వస్తుంది.

అభిలాషకా బాధ లేదు. స్కూల్లో యిష్టం వచ్చినట్టు నేను సినిమాల్లో నటించినప్పుడు నాకు 'కాడ్‌బరీస్' యిచ్చి నాచే నటింపజేశారు బాలచందర్ గారు. కానీ సరిత స్వీట్స్ తినడం మానేసింది.

అభిలాష కాస్త డెలికేట్ అమ్మాయి ఎప్పుడూ షూస్ తొడుక్కుని వుంటుంది. సుఖానికి అలవాటుపడింది. ఇప్పుడు ఎండా లేదు వానాలేదు. సినిమాకోసం మండుటెండలో చెప్పుల్లేకుండా నడవాల్సివస్తుంది. కాళ్ళు సర్రున కాలి, బొబ్బలు లేస్తాయి అయినా

**అభిలాషనుండి సరితగా నేను గ్రాడ్యుయేట్ అయ్యాను. ఇది ఒక ప్రమోషన్ వంటిది.**

మాట్లాడవచ్చు. ఎవరన్నా అబ్బాయి స్మార్టుగా వెళ్ళేడంటే "ఏయ్! అటు చూడండే స్మార్టుగా హీరోలా వెళ్తున్నాడు!"

అని మాట్లాడుకునే వాళ్ళం. స్కూల్లో స్త్రీ పురుష బేధాల్లేకుండా, అందరం కలిసే చదువుకునేవాళ్ళం. కలిసి ఆడుకునే వాళ్ళం. ఇప్పుడలా కాదు. ఒక గీత గీసి ఆడవాళ్ళు, మగవాళ్ళంటూ విడివిడిగా మాట్లాడాల్సి వస్తోంది. అంతేకాదు. ఆడవాళ్ళ మధ్య మాట్లాడినా చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి వస్తుంది.

అభిలాషకు పాస్‌పోర్టు లేదు. సరితకు పాస్‌పోర్టువుంది. హైట్, వెయిట్, పుట్టు మచ్చల వివరాలతో, నాకూ భారతీయ పౌరసత్వం వుందనడానికి ఆధారంగా పాస్‌పోర్టు వుంది. అయితే అభిలాషగానీ, సరితగాని. యింతవరకూ ఈ గట్టునుంచి అవతల గట్టుకు దాటలేదు

అభిలాషకు 'కాడ్‌బరీస్' అంటే ప్రాణం మొదటిసారిగా యిదేం పెద్దకష్టంకాదు ఇందులో కష్టంకన్నా ప్లెజరేఎక్కువ!

అభిలాష చాలాఇన్నోసెంట్. సరితకు లోకజ్ఞానం కాస్త లభించింది. ఇంతకు ముందైతే స్కూల్ స్నేహితులు, సినిమాలు అంతే! అంతకుమించి యింకేం తెలియదు.

పాత జీవితంకోసం తిరిగి పాకులాడుతున్నాని అర్థంకాదు. ఇది నేను యిష్టపడి, యెన్నుకున్న మార్గం యిది. భగవంతున్ని వేడుకోగా లభించిన మార్గం యిది. అభిలాషనుండి సరితగా నేను గ్రాడ్యుయేట్ అయ్యాను. ఇది ఒక ప్రమోషన్ వంటిది.

స్కూల్లో చదువుతున్న రోజుల్లో మా అమ్మ నన్ను ఎక్స్‌కర్షన్స్‌కు కూడా పంపించేదికాదు. తప్పిపోతాన్న భయమో? ఏమో? నేను మహాబలిపురం కూడా చూడలేదు. అసలు నన్నెక్కడికీ పంపించదు. ఆర్టిస్టు అయిన తర్వాత, ఏయే ఊళ్ళు చూడాలనుకున్నానో, అక్కడికంతా అవుట్ డోర్ షూటింగులకి వెళ్తున్నాను. కానీ ఇంతవరకూ మహాబలిపురం మాత్రం వెళ్ళడం కుదరలేదు. అక్కడున్న శిల్పకళా నైపుణ్యానంతా స్కూల్లో చదివేను. విన్నాను.

ఆంధ్రప్రదేశ్‌లోనూ, తమిళనాడులోనూ, ఊరూరికీ మారుమూల గ్రామాలికీ వెళ్ళాను. యాక్టర్స్‌లో ఎవరు ఎక్కువ గ్రామాలకు వెళ్ళుంటారని లెక్కవేస్తే, అందులో నాకే మొదటి స్థానం లభిస్తుంది. నాకు మాత్రమె "క్వీన్ ఆఫ్ ఆల్ విలేజెస్" అనే బిరుదు యివ్వాలి. ఇప్పుడుకూడా ఏ చిత్రంలోనైనా పాటల సన్నివేశాన్ని మహాబలిపురంలో చిత్రీకరిస్తానంటే, ఎలాగైనా వాళ్ళకు డేట్స్ అడ్జస్టు చేస్తాను. మద్రాసులో యిన్ని సంవత్సరాలుండి, యిక్కడే చదువుకుని. నటిఅయిన తర్వాత కూడా మహాబలిపురం చూడలేదంటే, దానికే నాకొక 'అవార్డు' యివ్వవచ్చు.

స్కూల్ రోజుల నుండీ, నేటివరకూ నాతో స్నేహంగా వున్న ఒక్క కిమ్ మాత్రమే. పంజాబీ పిల్ల చాలా తెలివైనది. కాని పి.యు.సీ తోనే చదువు మానేసింది. నేను నటించిన సినిమాలన్నింటినీ చూస్తుంది. టి.వీ. లో నాపిక్చర్ వుంటే 'మిస్' చెయ్యదు.

**ఆర్టిస్టుకు మేకప్ కూ ఎలా అవినాభావసంబంధం వుందో అలాగే ఇక కంటాక్ట్స్‌తో కూడా సంబంధం వుంది**


వచ్చేవారం మళ్ళీ కలుస్తాను

* * *


మాధవి



కృష్ణ



ప్ర :- మీ అభిమానులు మీకు ఉత్తరాలు వ్రాస్తే జవాబుతోపాటు ఫోటోలు పంపుతారా ?

—కె. రాజ్‌గోపాల్ (కరీంనగర్)

జ :- తప్పకుండా పంపిస్తాను ❋

ప్ర :- యీ మధ్య కొన్ని తెలుగు చిత్రాలను కలెక్షన్లు లేక పోయినా థియేటర్లలో బలవంతంగా నూరు రోజులు ఆడిస్తూ శత దినోత్సవ వేడుకలు చేస్తున్నారు కదా ! అలాంటి చిత్రాలపై మీ అభిప్రాయం.

—శ్యాంసన్ (నారాయణపేట)

జవాబు – నేనెపుడూ అలాంటి పని చేయలేదు. అయినా అలా బలవంతంగా వంద రోజులు ఆడించడం పరిశ్రమకు ఆరోగ్యకరం కాదని నా అభిప్రాయం. ❋




ప్ర :- మీరింతవరకు ఎన్ని చిత్రాలలో నటించారు. నటునిగా తృప్తి నిచ్చిన చిత్రమేది ?

—పి. మల్లారెడ్డి (గుండి గోపాల్‌రావు పేట)

జ :- 187 చిత్రాలు. అల్లూరిసీతారామరాజు చిత్రం. ❋



# జవాబులు ✿ జవాబులు



శ్రీదేవిగారూ ! ఒక హీరోయిన్ సినీ పరిశ్రమలో ఎక్కువ కాలం నటిగా రాణించాలంటే గ్లామర్ ముఖ్యమా ? లేక నటనా సామర్థ్యం ముఖ్యమా ?

—పి. విజయభాస్కర్ (విశాఖపట్నం)

గ్లామర్, నటనాసామర్థ్యం రెండూ ముఖ్యమే ఈ రెండింటితోపాటు అదృష్టం కూడా కలసిరావాలి ❋



ప్రతివారి జీవితంలోనూ అందమైన అనుభవం ఉంటుంది. మీ జీవితంలో అటువంటి దేమైనా ఉందా ?

—సయ్యద్ హుసేన్ (దేవరకొండ)

నేను నటిగామారి లక్షలాది ప్రేక్షకుల అమూల్యమైన అభిమానాన్ని సంపాదించుకోగల్గటమే నాకు చక్కని అనుభవం ❋



ఇంగ్లీషు చిత్రాలలో హీరోయిన్లకూ, తెలుగు చిత్రాల హీరోయిన్లకూ తేడా ఏమిటండీ ?


—యన్. ఇందుమతి (విజయవాడ)

ఎవరి సంప్రదాయాలు వారివి. ❋

శ్రీదేవి



# బొంబాయి సినిమా



రజనీకాంత్, హేమమాలిని, సులోచన అంధాక

## ధర్మేంద్ర కుమారుడు 'సన్నీ' ముహూర్తం

సీరాక్" హోటల్ పూల్ సైడ్ స్విమ్మింగ్ పూల్ లోని నీళ్ళు నిర్మలంగా వున్నాయి. చుట్టూరా కొంతమంది ఫారిన్ టూరిస్టులు స్విమ్మింగ్ డ్రెస్‌లో ఒంటికి నూనె పట్టించి ఎండకో పడుకున్నారు. పదకొండున్నర గంటలకి ఎండ అంత తీవ్రంగా అనిపించటంలేదు కారణం—ఇటు స్విమింగ్ పూల్ అటు సముద్రం వున్నందువల్లే. బాక్‌గ్రౌండ్‌లో ఓ కవ్వాలీ వినిపిస్తుంది. (కొంతసేపు తర్వాత ఆ పాట "సన్నీ" కోసం రికార్డు చేయబడిందని తెలిసింది.)

ఈరోజుల్లో నటులు తమకొడుకుల్ని తెరకి పరిచయం చెయ్యడం తమ కర్తవ్యంగా భావిస్తున్నారు. రాజ్‌కపూర్ చాలారోజుల క్రితం రణ్‌ధీర్ (డబ్బూకపూర్)ని పరిచయంచేసి, ఆ తర్వాత రిషికపూర్ (చింటు)ని పరిచయం చేశారు. ఇప్పుడు తన ఆఖరు కొడుకు "చింపూకిపూర్"ని పరిచయం చేస్తానని అంటున్నారు.

మేం మాత్రం తక్కువ తిన్నామా అని రాజేంద్రకుమార్ తన కుమారుడు "కుమార్ గౌరవ్"ని "లవ్ స్టోరీ" తో తెరకెక్కించడం ఆ ఫిల్మ్ పెద్ద హిట్ కావటం మనకి తెలిసిన విషయమే. వెంటనే సునీల్‌దత్-నర్గీస్‌లు తమ సుపుత్రుడు సంజయ్‌ని "రాకీ" ద్వారా వెండితెరలోకి జొప్పించారు. వీళ్ళందరూ తమ తమ కుమారుల కోసం చిత్రాలు ప్రొడ్యూస్ చేశారు. ఈ క్యూలో ఇంకా చాలా మంది వున్నారు. ప్రస్తుతం ఇదే క్యూలో వున్న ధర్మేంద్ర తన కుమారుడు "సన్నీ" (అజిత్ ధర్మేంద్ర దేవూల్)ని "సన్నీ" చిత్రంతో తెరకి పరిచయం చేస్తున్నారు. ఈ రోజు ముహూరత్ షాట్‌తో "సన్నీ" ప్రారంభిస్తున్నారు. పదకొండున్నరకి ధర్మేంద్ర వచ్చారు.

అప్పటికే రాజ్‌ఖోస్లా, అమర్‌జీత్ వచ్చారు. యష్ చోప్రా, చేతన్‌ఆనంద్, రాహుల్ రావైల్, రాజ్‌కుమార్ కోహ్లీ, జానీబక్షీ లాంటి దర్శకులు ధర్మేంద్ర కుమారుణ్ణి దీవించటానికి వచ్చారు. నటీమణుల్లో శశికళ, జరీనావాహబ్, జహీరా (ఇపుడు

'సన్నీ' ప్రారంభోత్సవంలో ధర్మేంద్ర, అమ్రీత్‌సింగ్, సన్ని, అక్షవ (హీరోయిన్ తల్లి)



### కమల్ రతి క్రేజ్

ఏక్ దూజేకే లియే' విజయంతో బొంబాయిలోను దక్షిణాది నిర్మాతలంతా కమలహాసన్. రతి జంటపై ఎక్కువ మక్కువ చూపుతున్నారు.

కమలహాసన్ రతి నటించిన చిత్రాలను హిందీలోకి డబ్ చేసి



రి మైరయింది) వున్నారు. ప్రొడ్యూసర్ ఫైనాన్సర్ గుల్షన్ రాయ్ పెద్ద 'బొకే' తో రాగా

ధర్మేంద్ర ఆయన్ని కౌగిలించుకున్నారు. పూలగుత్తులు వుంచిన చోటు చూస్తే ధర్మేంద్రకు తమ శుభాకాంక్షలు పంపినవాళ్ళుకొన్ని వందలమంది అని తెలుస్తుంది.

ఇంతలో "సన్నీ" నీలంరంగు బాత్‌రోబ్ (తెల్లబార్డర్) వేసుకుని స్విమ్మింగ్ పూల్ దగ్గరికి రాగానే జనం చుట్టుముట్టారు—"బెస్ట్‌ఆఫ్‌లక్" చెప్పటానికి. ఫోటోగ్రాఫర్లు ముందుకి దూకారు.

రాజ్‌ఖోస్లా "గెట్ రెడీఫర్ ది షాట్" అన్నారు. సన్నీ స్విమ్మింగ్‌పూల్‌కి అటు వైపు (దక్షిణంగా) వెళ్ళాడు. ఇటు వైపు కెమెరా రెడీగా వుంది. రాజ్‌ఖోస్లా సన్నీకి ఏం చేయాలో చెప్పి "అంతా రెడీయేనా" అన్నారు. 'ఓకే' అన్నారందరూ.

కెమెరా 'కిర్‌ర్' మనేసరికి రాజ్‌ఖోస్లా సన్నీకి చేయిఫూపి సిగ్నల్ ఇచ్చారు సన్నీ మెల్లగా 'బాత్‌రోబ్' విప్పి పక్కనే పడవేసి, స్విమ్మింగ్ ట్రంక్స్‌తో పూల్లోకి "డైవ్" చేశారు. ఈదుకుంటూ కాస్త ముందుకురాగానే "కట్" అన్నారు రాజ్‌ఖోస్లా. చప్పట్లతో ఆ ప్రదేశమంతా దద్దరిల్లింది

ఫోటోగ్రాఫర్లందరూ సన్నీని పూల్ బయటకి రానివ్వకుండా ఫోటోలు తీశారు. సన్నీ బయటకి రాగానే ధర్మేంద్ర కౌగిలించుకొని తలమీద ముద్దు పెట్టుకున్నారు. సన్నీ అక్కడున్న పెద్దలందరికీ నమస్కరించాడు

ధర్మేంద్ర వచ్చిన అతిథుల్ని, హీరోయిన్ని పిలిచి తన పక్కన సన్నీని నిలబెట్టుకుని గ్రూప్ ఫోటోలకోసం రెడీగా నుంచున్నారు. గ్రూప్‌ఫోటోల తతంగం అయ్యాక పానీయాలు (హాట్-కూల్ డ్రింక్స్) ఎవరికి కావలసినవి వాళ్ళు తీసుకున్నారు.)



దర్శకుడు రాజ్‌ఖోస్లా, అమర్‌జీత్, ఆర్. డి. బర్మన్‌లతో సన్నీ

బాగా ఆకలవుతూవుండటంతో టేబిల్స్ మీద అరేంజ్ చేయబడ్డ డిషెస్‌వంక చూపు మరల్చి, ప్లేట్, ఫోర్క్, స్పూన్, నాప్‌కిన్ అందుకుని డిషెస్ వైపుగా నడిచాను.

— వి.టి. కుమార్

* * *




సొమ్ము చేసుకోవడం ఇప్పుడిప్పుడు మరీ ఎక్కువైంది. అలాంటి చిత్రమే 'దో-దిల్-దివానే'. కొద్ది మాసాల క్రితం యీ చిత్రం తెలుగులో 'ప్రేమ-పిచ్చి' పేరుతో విడుదలై పరాజయం పొందగా హిందీలో మాత్రం 'దో-దిల్-దివానే' బాగానే సొమ్ము చేసుకుంటున్నది. *

## విలన్ ముఖంమీద పేడ

విలన్లు ఎప్పుడూ ఏవో చెడ్డ పనులు చేస్తూ వుండటం— హీరోయిన్ల చేత చెప్పుదెబ్బలూ, హీరోల చేత తన్నులూ తింటూ వుండటం తెరమీద చూస్తూనే వుంటాం. విలన్లు తన్నులు తింటూవుంటే చూసిన ప్రేక్షకులు "భలే, భలే, బాగా శాస్తి జరిగింది" అని ఆనందంతో గంతులు వేస్తూంటారు.

కానీ ఏమీ చెయ్యకుండా మొహంమీద పేడ వేయించుకున్నాడు విలన్ రంజీత్. ఔట్‌డోర్ షూటింగుకోసం ఓ గ్రామానికి వెళ్ళారు. అక్కడ తన షాట్ ముగియగానే రంజీత్ కుర్చీలో కూర్చుని కొందరు యూనిట్ మెంబర్లతో పిచ్చాపాటి మాట్లాడుకుంటూవుంటే ఓ తేనెటీగ వచ్చి ఓసారి తన అక్కసు చూపించి (విలన్లంటే తనకెంత ముద్దో చూపించి) వెళ్ళిపోయింది. ఏదో ఛురుక్కు మనగానే రంజీత్ ఏమి ఐబాబ్బ అని చూసేటంతలో మాయమయిందా తేనెటీగ.

వెంటనే యూనిట్‌లో అందరినీ తేనెటీగలు చుట్టుముట్టాయి అందరికీ వడ్డిన అయ్యాక ఎటో వెళ్ళిపోయాయి తేనెటీగలు అక్కడున్న వాళ్ళలో ఒకరు— విరుగుడుగా పేడరాస్తే వాయకుండా వుంటుంది, నెప్పి తగ్గుతుంది" అని సలహా యిచ్చారు. అప్పుడు పేడకోసం మనుషుల్ని పంపి తెప్పించగా అందరూ ఎక్కడెక్కడ తేనెటీగలు కుట్టాయో అక్కడ రాసుకున్నారు.

రంజీత్‌ను మొహం మీద కుట్టాయి గనుక పేడ రాసుకోక తప్పలేదు. ఇంతకీ తేనెటీగల్ని ఎవరు రెచ్చగొట్టారో తెలియలేదు *



# ఈవారం



## ఆనందం

ప్రతి మనిషి జీవితంలోను ఆనందదాయకమైన సంఘటనలు ఎన్నో జరుగుతుంటాయి. కానీ అందులో చెప్పుకోదగ్గవి మాత్రం కొన్నే ఉంటాయి. యింతవరకు నా జీవితం ఎంతో ఆనందంగానే గడిచిపోయింది. కానీ ప్రత్యేకంగా చెప్పుకోవలసిన ఆనందదాయకమైన సంఘటన యింతవరకూ ఏదీ జరగలేదు. భవిష్యత్తులో తప్పకుండా జరుగుతుందన్న నమ్మకం నాకు ఉంది. ఆ ఆనంద ఘడియలకోసం ఎంతో ఉత్సాహంతో ఎదురు చూస్తున్నాను. ❋



## బాధ

మా నాన్నగారు చనిపోవడం నాకు ఎంతో బాధ కలిగించిన సంఘటన. తండ్రిని పోగొట్టుకోవడం ఎవరికయినా భరించలేని బాధాకరమైన విషయమే కదా! యిప్పటికి ఎవరైనా చనిపోయారని తెలిసినప్పుడల్లా మా నాన్నగారు చనిపోయిన సంఘటన తలుచుకుని ఎంతో బాధ పడుతుంటాను. ఈ జన్మకు యింతకు మించిన బాధాకరమైన సంఘటన యిక ఏదీ జరగదేమో! ❋

## నా జుట్టు ఎవరికీ అందేది కాదు

నా భావాలకు మెరుగులు దిద్ది చిత్రాలనునిర్మించే వారినిమాత్రమే నాచిత్రాలకు దర్శకులుగా ఎన్నుకుంటాను. ఎవరు దర్శకత్వం వహించినా కథ, స్క్రీన్‌ప్లే మాత్రం నేనే నిర్వహిస్తాను అన్నారు.

మాదాల యూనిట్లో ఛాన్సులు రావాలంటే కమ్యూనిస్టులంఅనో, ప్రజానాట్యమండల్లో సభ్యులం అనో చెప్పుకొనిరావడం కొంత మందిచేస్తున్నారు.

అవకాశాలు లేనపుడు కాళ్ళు పట్టుకున్నవాళ్ళు వుండవచ్చును. తర్వాత నా జుట్టు పట్టుకోవాలని కూడా కొందరు ప్రయత్నించారు. నా జుట్టు ఎవరికీ అందేదికాదు.

ఇంతవరకు నేను సాధించిన విజయాలు నేనునేనుగా కష్టనష్టాల కోర్చి సాధించుకుందే కాని, యిది ఏ కొందరి చేయూతతోనోలేక కాకాలబాకాలతోనో లేక కొందరు ఎక్కించిన నిచ్చెనలతోనో ఎదిగింది కాదు.

ఇపుడున్న నా విజయాల దృష్ట్యా ప్రతిఒక్కరూ, నిర్మాతలూ, పంపిణీదారులూ నా వెంటపడుతున్నారు. కాని నేను చిత్రాల సంఖ్య చూచుకోకుండా లక్షలు పోగుచేసుకోవాలనే ఆశ కాకుండా నా ఆశయాలతో ఎలాంటి చిత్రాలు నిర్మిస్తున్నానో, అలాంటి చిత్రాలు నిర్మించే నిర్మాతలకు మాత్రమే



## ఆశ్చర్యం

నేను లండన్‌లో ఉన్నప్పుడు నేను యిలా సినిమానటిగా మారుతానని ఏనాడు ఊహించలేదు. సరదాగా సినిమాల్లో నటించిన నేను ప్రస్తుతం మూడు భాషా చిత్రాలలో కథానాయికగా నటిస్తూ-ఎంతోమంది ప్రేక్షకులకు అపూర్వ ఆదరాభిమానాలను అందుకోవడం నాకెంతో ఆశ్చర్యంగా ఉంది. ❋





## హాస్యం

నేను మా అమ్మ సింగపూర్ వెళ్ళాము. తిరిగివచ్చేటప్పుడు మా అమ్మగారికి ఆరోగ్యం బావుండక పోవడం వలన ఆవిడ సింగపూర్‌లోనే ఉండిపోయారు. నేను ఒక్కదానినే విమానం ఎక్కి కూర్చున్నాను. మా అమ్మగారు రాలేదు కనుక నా ప్రక్కసీటు ఖాళీగా ఉంది. ఈ విషయం నన్ను అడగకుండా ఆ విమానంలో వెళ్ళవలసిన వారిలో యింకొకరు రావలసి ఉందని-వెంటనే రమ్మని మైక్‌లో ఎనౌన్స్ చేసారట, ఎవరూ రాకిపోయే సరికి నన్ను వచ్చి అడిగారు. మా అమ్మగారి ఆరోగ్యం బాగాలేనందువలన రావడంలేదు అని చెప్పాను. కానీ అప్పట్లో హైజాకింగ్స్ ఎక్కువగా జరుగుతుండటం వలన సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ వాళ్ళకు నేనుకూడా హైజాకింగ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నానని అనుమానం వచ్చింది. వెంటనే ఓ లేడీ పోలీస్‌వచ్చి నన్ను తీసుకెళ్ళి శరీరమంతా చెక్ చేసింది. విమానం ఎక్కిన దగ్గర్నుండి దిగేవరకు నేను బాత్‌రూమ్‌కు వెళ్ళినాసరే నా వెనుక యిద్దరు మనుషులు కాపలా ఉన్నారు. విమానం దిగిన తర్వాత నా లగేజ్ చాలా జాగ్రత్తగా చెక్‌చేసి వదిలిపెట్టారు. నన్నుచూసి విమానం హైజాకింగ్ చేస్తానన్న అనుమానం రావడం నిజంగా వింతగా లేదూ! అందుకే ఈ విషయం తలుచుకున్నప్పుడల్లా నాకు ఎంతో నవ్వు వస్తుంది. అందుకే యిది నేను మరచిపోలేని హాస్య సంఘటన.

—విజయ్

ఫొటోలు : సంతోష్‌కుమార్

❋ ❋ ❋

## ఆందోళన

పిరికివాళ్ళతో మాట్లాడాలంటే నాకు ఎంతోభయం. పిరికివాళ్ళు ఎవరైనా నా దగ్గరకు వస్తున్నారంటే నేను ఎంతో భయపడుతుంటాను. ఏదో విధంగా వాళ్ళతో మాట్లాడకుండా ఉండటానికి ప్రయత్నిస్తుంటాను, అటువంటి వాళ్ళకు నేను చాలా దూరంగా ఉంటాను. ❋



పూర్తి సహకారం యివ్వాలని నా ఆశయం! అన్నారు.

ఇది యీనాటి నా విజయం నేను నమ్మిన సిద్ధాంతాలకు నన్ను నమ్మిన సైద్ధాంతిక ప్రజానీకం నా అండన వుంది. వాళ్ళ నమ్మకాలను నేను వమ్ము చేయనంత కాలం నన్ను నన్నుగానే వుంచుతుంది యీ పరిశ్రమ! అన్నారు. ఈ నా విజయాలకు ప్రజలే కారకులు.

విప్లవశంఖం తర్వాత ప్రజాశక్తి అనే సినిమాను అంతా కొత్తవారితో కొమ్మినేని కృష్ణమూర్తి దర్శకత్వంలో నిర్మించాలనుకుంటున్నాను. యింకో పేరు పెట్టని చిత్రానికి లెనిన్ దర్శకత్వం వహిస్తారు.

ఎల్లప్పుడూ మంచి మార్పుకు మనసిస్తున్నటువంటి మన ప్రేక్షక మహాశయులు ఈ మంచిచిత్రాన్ని కూడా ఆదరిస్తారని ఆశిస్తున్నా నన్నారు విప్లవ కథా నాయకుడు శ్రీ మాదాల రంగారావు.

— వెంకటరావు ❋



# హీరోయిన్‌గా నటించాలని ఎప్పుడూ ప్రయత్నించలేదు

ప్రపంచ క్రీడారంగంలో క్రికెట్ ఆటకు ఒక ప్రత్యేకత వుంది. ఆ ఆటను ఆడేవాళ్ళూ, చూసేవాళ్ళూకూడా ఎక్కువే. ఆటగాళ్ళలో ఎడం చేతితో బేట్ చేసేవారికీ, బౌల్ చేసేవారికి ప్రత్యేకత ఉంటుంది. వీళ్లు ఆఖరి క్షణాల్లో ఆటను తలక్రిందులు చేసి అపజయం పాలవుతున్న జట్టును విజయం వైపుగా లాక్కుపోతారు. అందుకే వీళ్ళంటే ప్రజలకు గొప్ప క్రేజ్.

## లెఫ్ట్ హాండ్ క్రికెటర్

సినిమా రంగానికి సంబంధించి లెఫ్ట్‌హేండ్ బేట్స్‌మెన్స్, బౌలర్స్ ఏవరైనాఉంటే ఒక్క సూర్యకాంతమే ఉంది. 'గస్చర్ యీజ్ ది లాంగ్వేజ్ ఆఫ్ ది హేండ్స్" అన్న సూక్తి ఈమె తన చేతల్లో చూపగల నేర్పరి. అందుకే ఆవిడకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం కిన్నాయి సినీరంగంలో

గయ్యాళి అత్తగా కోడళ్ళను టిపోటి మాటలనడం, ఇంటికి పెద్దకోడలుగావుండి అత్తమామలను ఎత్తిపొడవడం, ఇంట్లోనూ చుట్టుపక్కల తన మాటల ఫిరంగులను పేల్చి అయ్యబాబోయ్ గయ్యాళి అనిపించుకోడంలో

ఉన్నంతలేదు దానికి గ్లామర్ కావాలి. ఆ గ్లామర్ ఎప్పుడు పోతే అప్పుడు మనం వయస్సుతో నిమిత్తం లేకుండా రిటైర్ అవ్వాలి. అందుకని ఎదైనా ప్రత్యేకత కలిగిన పాత్ర కోసం ఎదురు చూడ్డంలో 'గయ్యాళితనం' కనిపించి, దాన్ని పట్టుకుని స్థిరపడిపోయానుతమ్ముడూ"

## మొదటి చిత్రం

మీ మొదటి చిత్రం 'ధర్మాంగద' అంటారు-దానిలోనే మీకు



మొట్టమొదట సూర్యకాంతం పేరు చెప్పి తర్వాత మరొకపేరు చెప్పాలి.

ఈ మధ్య ఆమెను కల్సినప్పుడు ఎన్నాళ్ళుగానో వేధిస్తున్న ప్రశ్నను ధైర్యంచేసి అడిగాను—"మీరు చిత్ర రంగంలో ప్రవేశించినప్పటినుంచి యిటువంటి తరహా పాత్రలే వేస్తున్నారా? లేక 'హీరోయిన్ వేషాలుకూడా వేశారా?" అని.

"హారిభడవా! నీకెంత గుండె ధైర్యంరా! నన్నిలా అడగడానిక్కి" అన్నట్టు చూసి, అంతలోనే ఓ చిరునవ్వు నవ్వి "హీరోయిన్‌గా నటించాలని ఎప్పుడూ ప్రయ

ఓ ముద్ర పడిందా? అనడగ్గానే సూర్యకాంతం ముక్కుమీద వేలేసుకుని "తప్పు తప్పు. నా మొదటి చిత్రం 'నారద నారి'

పుల్లయ్యగారి దర్శకత్వంలో వచ్చింది. నువ్వు చెప్పిన 'ధర్మాంగద' నాలుగోచిత్రం. ఎల్. వి. ప్రసాద్ గారి 'సంసారం'



## సోఫియా అంతఃపురం

ప్రముఖ అలనాటి నటి 'సోఫియాలారెన్' లాస్ ఏంజిల్స్‌కు ఎనభై మైళ్ళదూరంలో మూడు మిలియన్ల డాలర్లఖర్చుతో తను నిర్మించుకున్న నూతన గృహంలోకి, భర్త కార్లోపోంటి (ప్రముఖ ఇటాలియన్ చిత్ర నిర్మాత, దర్శకుడు) ఇద్దరు కొడుకులతో ప్రవేశించింది.

సోఫియా నిర్మించుకున్న అంతఃపురంలో మొత్తం 36-గదులు, వాటినిండా అసంఖ్యాకంగా వేలాడదీయబడ్డ అతి విలువైన చిత్రపటాలు, ఒక పెద్ద పడకగది, రెండు చిన్నవీ, ఆరు బాత్రూములు, ఒక లైబ్రరీ, అన్నిటికీ, గోధుమరంగు తివాచీలు ఇవి కాక ఒక అతిధిగృహం, పరిచారకులకి మరొక గృహం, ఓ పెద్ద ఇరవై రెండు గుర్రాలుపట్టే గుఱ్ఱపుశాల, దానివెనకాల పెద్దరేసు కోర్సు మరో నాలుగు కాటేజీలూ ఆమె ఇంట ఆవరణలో వున్నాయిట.

నలభై ఏడేళ్ళ సోఫియా, ఇపుడు అరవై ఎనిమిదేళ్ళ ఇటాలియన్ చిత్ర నిర్మాత 'కార్లో పోంటీ'తో నివసిస్తోంది చిత్రాలకు గుడ్‌బై చెప్పిన సోఫియా ఇపుడు తీరిక సమయాల్లో కుప్పలు కుప్పలుగా 'వంటల' పుస్తకాలని తెగరాసేస్తోందిట. 'బాజో కీ' అన్న పేరుతో తన స్వంత చిత్రాన్ని నిర్మిస్తోంది ఇపుడు. ✱




## గుర్తు లేదా?

దాసరి నారాయణరావు దేవదాసును మళ్ళీ ఎలా పుట్టించాడో చూద్దామని దేవదాసు మళ్ళీపుట్టాడు చిత్రానికి వెళ్ళాను. చిత్రం సెకండ్ హాఫ్ మంచి యింట్రెస్టింగ్‌గా సాగుతుంది.

ముగింపుకు దగ్గరలో సావిత్రితో నాగేశ్వరరావు 'అది పుట్టుమచ్చా కొట్టినమచ్చా' అంటే కొట్టినమచ్చ అంటుంది సావిత్రి.

"ఆ కొట్టినవాడు మనిషా, పశువా?" అంటారు అక్కినేని.

వెంటనే ప్రేక్షకుల్లో మా వెనుక నుండి "అయ్యో, పాతికేళ్ళనాడు నువ్వేగదా నాయనా కొట్టింది. ఆమాత్రం గుర్తులేదా" అనే మాటలు వినిపించాయి. అంతే. వెంటనే మాచుట్టుప్రక్కల నవ్వులతో నిండిపోయింది హాలు.

ఆ జోక్ వేసింది ఎవరా అని వెనక్కు తిరిగి చూసాను. ఆవిడ ఏభయిఆరేళ్ళ మామ్మగారు.

పి. శేషవర్ధనరావు
(హైదరాబాద్)




చిత్రంతో నాకో గుర్తింపు వచ్చింది" అంటూ వివరణ చెప్పారు.

1948 సంవత్సరంలో మద్రాస్ వచ్చిన సూర్యకాంతం కీ॥ శే॥ తాపీ ధర్మారావుగారి ప్రోత్సాహంతో సినిమాల్లో ప్రవేశించారు

అప్పట్లోనే 'నాయికి' వేషాలు వెయ్యను అంటున్న సూర్యకాంతంతో మహానటుడు లింగ

# నిర్మాతలు నాకు తండ్రితో సమానం

మూర్తిగారు 'మరి ఎలాంటి వేషాలు వేస్తావ్ అమ్మాయ్?' అని అడిగితే

నా కాళ్ళమీద నేను నిలబడగలిగేలా అందరూ నన్ను నటిగా గుర్తుపట్టేలాంటి పాత్రలు పోషిస్తాను అని ఖచ్చితంగా చెప్పిన కాంతంగార్ని.

"నువ్వు అదే మాటమీద నిలబడి కృషి చెయ్యి - సన్మానాలు అందుకుంటావు" అని ఆశీర్వదించారుట లింగమూర్తిగారు.

సూర్యకాంతం కృషి, పట్టుదలగల వ్యక్తిగాబట్టి 1957లో యతిరాజ్ కళ్యాణమండపం'లో మొదటిసారిగా అందరి సమక్షంలో సన్మానింపబడింది.

"ముప్పై యేళ్ళు పైగా మీరు చిత్రాలలో నటిస్తున్నారుగదా? అప్పటికీ యిప్పటికి చిత్ర నిర్మాణంలో, పాత్రలలో వేగం పెరిగిందని అంతా అంటున్నారు. మీ అభిప్రాయం ఏమిటి?" అనడిగాను. కాస్త భయంతగ్గి.

"వేగమా—బాగా పెరిగింది. నా చిన్నప్పుడు పాసెంజర్ రైళ్ళు ఉండేవి. తర్వాత మైల్ అన్నారు. జనతా ఎక్స్‌ప్రెస్ అన్నారు. ఇప్పుడు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో ఎక్స్‌ప్రెస్ వచ్చేసింది. స్పీడ్ పెరిగిందిగాని ఒక పద్ధతి ప్రకారం పెరగలేదు. పెద్ద పేరున్న నటులలో, హీరోయిన్లలో కాల్‌షీట్స్ దొరకగానే గబగబా రీళ్ళు చుట్టెయ్యడంతో సరిపోతోంది గాని అది ఎంతవరకు ఉపయోగించుకోవచ్చన్న జ్ఞానంతగ్గిపోతోంది" అన్నారామె.

ఆగస్ట్ నెల 1923లో జన్మించిన సూర్యకాంతంగారికి న్యూమరాలజీ మీద నమ్మకం వుంది. సెంటిమెంట్స్ ఉన్నాయి.

మనకి ఊహ వచ్చాక తల్లి దండ్రులు చదువుకోమని స్కూల్‌కి పంపుతారు. మనం ఏ సబ్జక్ట్‌లో చురుగ్గా ఉన్నామో దానికి సంబంధించిన చదువు చెప్పడానికి ప్రయత్నిస్తారు. అలానే సినీ

ప్రొడ్యూసర్స్‌కూడా మీకు ఈ పాత్ర బాగుంటుంది, పేరు తెచ్చి పెడుతుంది అంటూ మన దగ్గరకు వస్తారు. మనకున్న టాలెంట్ ఆ పాత్రద్వారా ప్రూవ్ చేస్తాం" అందుకే వాళ్ళు నాకు తండ్రితో సమానం అదే నా సెంటిమెంట్ అని ఖచ్చితంగా చెప్పిననటి సూర్యకాంతం.

### దర్శకత్వం ఎందుకు

"దోసిళ్ళతో సంపాదిస్తున్న నాకు, వేళ్ళమీద లెక్కచూసుకునే సినిమాల దర్శకత్వం ఎందుకు తమ్ముడూ!" అంటూ తన ఎడం చేతితో ఒక చరుపు చరిచి గట్టిగా నవ్వి, నవ్వించిన మహానటి సూర్యకాంతం.

తర్వాత అనిపించింది అవసరంగా సినిమా దర్శకత్వం చేయాలని ఉందా? అని ప్రశ్నించకుండా ఉంటే బాగుండేదని.

తెరముందు కూర్చునే ప్రేక్షకుడి దగ్గర నుంచి, రిజర్వుడులో కూర్చునే ప్రేక్షకుడిదాకా అందరి చేత చప్పట్లు కొట్టించుకునే నటకాంతం సూర్యకాంతం.

* * *





# డిస్కో తాత్కాలికం శాస్త్రీయసంగీతం శాశ్వతం

## —ఎస్. రాజేశ్వరరావు

అప్పటికిన్నా ఇప్పుడు సంగీత దర్శకుడికి స్వేచ్ఛ ఎక్కువయిన విషయం ఆనందాన్ని కలిగించినా.... ఆ స్వేచ్ఛని పిచ్చి గంతుల సంగీతానికి ఉపయోగించుకోవడం చూస్తే నా మనసు చివుక్కు మంటుంది.

సినీ సంగీత ప్రపంచంలో 45 సంవత్సరాల అనుభవంతో ప్రఖ్యాత సంగీత దర్శకులు (సి)సాలూరు రాజేశ్వరరావుగారి ఆవేదన అది.

ఆ ఆవేదనలోనే ఒక ఆశ వుందంటారాయన.

"ఎప్పటికయినా ప్రేక్షకులకు ఈ ఉద్రేకపూరితమైన, ధ్వని ప్రధానమైన సంగీతంపట్ల విసుగు పుడుతుంది. శాస్త్రీయ సంగీతానికి మంచి రోజులు వస్తాయి. ఆ ఆశ తప్పకుండా వుంది నాకు" అన్నారాయన ఇటీవల సినిమా పత్రిక ఆఫీసుకు వచ్చినపుడు

1935లో 'కృష్ణ లీలలు' చిత్రంలో కృష్ణ పాత్ర ధరించారాయన. 1938లో కలకత్తా వెళ్ళి పంకజ్ మల్లిక్, సైగల్ దగ్గర హిందుస్తానీ ప్రాక్టీస్ చేశారు. అన్నగారు హనుమంతరావుగారి అండ కొండంత.

1939 నుండి మాటల్ని పాటలుగా మలచడం ప్రారంభించారు. 'జయప్రద' ఆయన సంగీత దర్శకత్వం వహించిన మొదటి సినిమా. అందులో సి.యస్.ఆర్. హీరో. 1940లో జెమినీలో జాయినయి పదేళ్ళు వెయ్యి రూపాయల జీతానికి పనిచేశారు.

"జాతీయస్థాయిలో 'మల్లీశ్వరి'. అంతర్జాతీయస్థాయిలో 'చంద్రలేఖ' సంగీత పరంగా నాకు నచ్చిన చిత్రాలు" అంటారాయన

సాహిత్యానికి బాణీ కట్టే విధానాన్ని వివరిస్తూ—

"చాలా పాటలు సాహిత్యానికి ట్యూన్ చేసినవే. దానివల్ల పాట భావం దెబ్బతినదు. 'ఆత్రేయ' ముందు సాహిత్యం ఇస్తాడు. సి.నా.రె కొంచెం మార్చమంటే మాటల్ని మారుస్తారు. రెండూ కుదిరింతరువాత చిత్రీకరణ కూడా బావుండాలి. అప్పుడే ఆ పాట హిట్ అవుతుంది. మామూలుగా రెండు మూడు ట్యూన్స్ ఇదతాను. నిర్మాత, దర్శకుడు ఏదో ఒక ట్యూన్‌ని సెలక్టు చేస్తుంటుంటారు అప్పుడప్పుడూ. దుక్కిపాటి మధుసూదనరావుగారు అలానే చేస్తుంటారు" అన్నారాయన.

ఇప్పటివరకు 150 చిత్రాలకు పైగా సంగీత దర్శకత్వం వహించిన రాజేశ్వరరావుగారిని ఇప్పటి మార్కెట్ అంతగా లేకపోవడానికి కారణం అడిగితే,

"జనాలకి కావల్సింది, నిర్మాతలు కోరుతోంది నేనివ్వలేకపోతున్నానేమో! నా సమకాలికులు, నా అభిమానులు పెండ్యాల గారి పరిస్థితి కూడా అలాగే వుంది" అన్నారాయన ఎంతో తేలికగా.

డిస్కో గురించి చెబుతూ—

"డిస్కో ఉద్రేకపరుస్తోంది మరి! యువకులకు కావల్సింది అదే కదా! నాజియాహసన్ రికార్డులు వేడి వేడి పెసరట్లులా అమ్ముడుపోతున్నాయి" అన్నారు.

"మద్రాసులో ఒక ఇల్లు, ఓ కారు వుంది. పిల్లలు ఒకరు ఎలక్ట్రిక్ గిటార్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. మరొకరు డిస్కోపాషన్ షో రూంలో వున్నారు"

"శాస్త్రీయ సంగీతం శాశ్వతం. డిస్కో తాత్కాలికం ఎప్పటికయినా ఎప్పుడూ నిలచిపోయేవి మెల్లగా చల్లగా హాయిగా సాగిపోయే బాణీలే" అనే రాజేశ్వరరావు, భానుమతిగారి 'ధృవ మార్కండేయ'. హిందీలో కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలోతయారయ్యే ఓ చిత్రానికి, అయిదారు కన్నడచిత్రాలకి సంగీత దర్శకత్వం వహిస్తున్నారు.

ఒకపాటకు బాణీ కూర్చడంలో తన ఆదర్శాలకు అనుగుణంగా, వ్యక్తిత్వాన్ని ఏ విధంగానూ చంపుకోకుండా, గత నలభయి అయిదు సంవత్సరాలుగా సంగీత సరస్వతికి ఆయన చేసిన సేవ ప్రతి తెలుగువాడికీ తెలిసిందే!

సాహిత్యాన్ని వినసొంపుగా తీర్చిదిద్దడానికి పద్ధతిలో ఇప్పటికీ ఆయనలో ఈ పట్టుదల కనిపిస్తుంది.

అటువంటి జీవనసరళే సంగీత దర్శకుడుగా ఆయన కీర్తిని 'ఆకాశ వీధిలో హాయి'గా విహరింపజేస్తోంది.

—వేణు

* * *

## * నేను చూసిన మొదటి సినిమా *

### జయసుధ



మద్రాస్‌లో "ప్రేమ్‌నగర్" ప్రీవ్యూ వేస్తుంటే విజయనిర్మల గారు నన్ను తీసుకెళ్ళారు. నేను మొదటిసారిగా సినిమాకు వెళ్ళడం అవడం వలన ప్రీవ్యూ చూడటానికి వచ్చిన జయలలిత, విజయలలిత, జ్యోతిలక్ష్మి యింకా చాలామంది ఆర్టిస్టులను థియేటర్‌లో చూసి కళ్ళార్పకుండా.... నోరు తెరుచుకొని ఎంతో ఆశ్చర్యంగా థియేటర్‌లోఉన్న ఆర్టిస్టుల వంకచూసాను. సినిమాప్రారంభం అయిన తర్వాత కూడా నేను ఇంగ్లీషు కాన్వెంట్‌లో చదివినందువలన తెలుగు డైలాగ్స్ సరిగా అర్థం కాకపోవడం వలన అంతా అయోమయంగా కనిపించింది. సినిమా చూసే వయసే కానీ-సినిమా బాగుందా? లేదా? అని తేల్చి చెప్పగల శక్తి అప్పట్లో ఉండదు. కనుక ఆ సినిమా ఎలా ఉందో నాకు తెలియలేదు. కానీ ఆ చిత్రం బాగా హిట్ అయిందని తెలిసి నేను ఎంతో ఆనందించాను.

*

# వెండితెర వెనక

డి.వి.నరసరాజు

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి సినిమా రచనకు సంబంధించిన ఒక చిత్రమైన సంఘటన!

1952—53 ప్రాంతం ....నా ప్రథమ చిత్రం వాహినీ 'పెద్ద మనుషులు' నిర్మాణంలో వున్నది.

'పెద్దమనుషులు'లో ప్రధానమైన చైర్మన్ పాత్రధారి శ్రీ జంధ్యాల గౌరీనాధశాస్త్రిగారు. గౌరీనాధశాస్త్రిగారు అంతముందు నాలుగైదేళ్ళ క్రితం 'గీతాంజలి' అని ఒక సాంఘిక చిత్రం తీశారు.

అందులో ఆయన నిర్మాత మాత్రమేగాక హీరో పాత్రధారి. హీరోయిన్ ప్రఖ్యాత స్టేజి నటి శ్రీమతి పూర్ణిమ. ఊటుకూరి సత్యనారాయణరావుగారు రచయిత.

ఆ చిత్రం, బాక్సాఫీసు దృష్ట్యా, బ్రహ్మాండమైన ఫ్లాప్!

ఆ చిత్రంవల్ల గౌరీనాధశాస్త్రి గారు ఆర్థికంగా బాగా దెబ్బ తిన్నారు.

'పెద్దమనుషులు' చిత్రంలో మొదట శ్రీ యస్.వి. రంగారావు గారిని అనుకున్న చైర్మన్ పాత్ర గౌరీనాధశాస్త్రిగారికి యివ్వడం గూడ- శాస్త్రిగారి మీద కె. వి. రెడ్డిగారికి వున్న సానుభూతి, ప్రత్యేక అభిమానమే కారణం.


(ఆ ప్రత్యేక అభిమానానికి కారణం-తరువాత రాస్తాను)

'పెద్దమనుషులు' చిత్ర నిర్మాణం జరుగుతుండగా- గౌరినాధ శాస్త్రిగారికి ఒక ఆలోచన వచ్చింది.

'గీతాంజలి' చిత్రాన్ని సంస్కరించి, వాళ్ళ కొంత కొత్తగా 'షూట్' చేసి-వచ్చిన నష్టాన్ని కొంతవరకైనా తిరిగి పూడ్చుకోవాలి అని!

ఈ విషయంగా-ఆర్థిక సహాయంకోసం ఒక ప్రముఖ డిస్ట్రిబ్యూటర్‌ను అడిగారు.

కె.వి. రెడ్డిగారు గనక ఆ 'సంస్కరణ' కాగ్యక్రమం చేపట్టినట్లయితే డబ్బు 'అడ్వాన్స్' చేస్తామని అన్నారు ఆ డిస్ట్రిబ్యూటర్.



గౌరినాధశాస్త్రిగారు ఈ విషయం కె. వి. రెడ్డిగారికి చెప్పి— తనకు సహాయం చెయ్యమని అడిగారు.

కె. వి. రెడ్డిగారు మొదట్లో అంగీకరించలేదు! కారణం— ఆయనకు ఒక చిత్రంమీద తప్ప పనిచేసే అలవాటు లేకపోవడం.

అయినా-శాస్త్రిగారు- అదే పనిగా ఆయనను బలవంతపెట్టగా—ఓవరికి ఆయన 'స్క్రిప్టు' గిచనవరకు తను సహాయం చేస్తానని-'షూటింగ్' ఘరెవరిచేతనైనా చేయించుకోమని— చెప్పారు.

గౌరీనాధశాస్త్రిగారు సంతోషంగా ఒప్పుకున్నారు. 'స్క్రిప్టు' సంస్కరించాలి!

అంటే-కథ మార్చి—కొన్ని ఘట్టాలైనా—కొత్తగా వ్రాయాలి!

ఆ పనికి శాస్త్రిగారు శ్రీ విశ్వనాధ సత్యనారాయణగారిని మద్రాసు తీసుకువచ్చారు.

శాస్త్రిగారు — సత్యనారాయణ గారు చాల సన్నిహితులు.

'పెద్దమనుషులు' షూటింగు ఒక ప్రక్క జరుగుతుండగా— మరో ప్రక్క 'గీతాంజలి' స్క్రిప్టు సంస్కరణ ప్రారంభమయింది.

ఈ పద్ధతి కె. వి. రెడ్డిగారికి తలనొప్పిపని! అయినా తప్ప లేదు.

ప్రతి రాత్రి—9 గంటల తరువాత - అంటే భోజనానంతరం— కె.వి. రెడ్డిగారి యింట్లో సమావేశం.

రెడ్డిగారూ, గౌరీనాథశాస్త్రి గారు, విశ్వనాధ సత్యనారాయణ గారు, ముదిగొండ లింగమూర్తి గారు.

కథను గురించిన చర్చ!

ఆ మరునాడు ఉదయం రెడ్డి గారు వాహినీ ఆఫీసుకు వచ్చినపుడు — నాకు చెబుతుండేవారు-క్రితం రాత్రి చర్చల సారాంశం!

ఈ చర్చలు రెండు మూడు వారాలుసాగినై! రెడ్డిగారు మాత్రం చాల బాధపడుతుండేవారు—అటువంటి పని అలవాటు లేక!

ఒక రోజు ఉదయం వాహినీ ఆఫీసుకు వచ్చారు. చాల నీరసంగా, విస్పృహతో— చిరాకుగా వున్నారు. 'ఏమిటి విషయం?' అని అడిగాను!

"ఏం చెప్పమంటారు నరసరాజుగారూ! శాస్త్రిగారు నన్ను ఈ బురదలో దింపారు! చస్తున్నాను!" అన్నారు బాధతో!

"ఏం జరిగింది?" అని అడిగాను ఆదుర్దగా!

(వచ్చేవారం..)


* * *


## హస్తవాసి

నటుడు అశోక్‌కుమార్ ఉరఫ్ దాదామోనిని ఎవరైనా చిత్ర నిర్మాతలు కాని దర్శకులు కాని తాము తీయబోయే చిత్రం ముహూర్తానికి కెమెరా స్విచాన్ చేయమనో లేదా క్లాప్ కొట్టమనో కోరితే వెంటనే దాదామోని నిరాకరిస్తాడు.


ఎందుకంటే అశోక్‌కుమార్ ఏదైనా కొత్తచిత్రం తన చేతుల మీదుగా ప్రారంభమైనా, కనీసం ముహూర్త సమయానికి సెట్లో వున్నా ఆ చిత్రం యిక చెట్టెక్కినట్టే లెక్క — అంటూ అశోక్ కుమార్ నిరాకరిస్తాడు. కోరి కష్టాలు తెప్పించడం యిష్టంలేని అశోక్ కుమార్ ఎవ్వరినీ ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించడు. మరీ బలవంతం చేస్తే కనుక ఆ చిత్రం యిక వెలుగు చూడదు. ఇది కాక తాళీయమో లేక అశోక్‌కుమార్ చేతి మహత్యమో మరి?

*




సినీ మా అందాలు
కృష్ణ
'కృషార్జునులు'

## కోరుకున్న మొగుడు


శ్రీనాథ్ మూవీస్ చిత్రం షూటింగ్‌లో మురళీమోహన్, మోహన్‌బాబు, శోభన్‌బాబు.

### డిస్కో డాన్స్

వాహిని పదవఫ్లోర్‌లోకి వెళ్ళగానే ఫైవ్‌స్టార్ హోటల్‌లో అడుగుపెట్టినట్లు ఫీలయ్యాను.

అద్భుతంగా అలంకరించబడ్డ వేదికపై ఓ పది పదిహేను జంటలు డిస్కో మ్యూజిక్కుకు ఒకరి కౌగిలిలో ఒకరు ఒరిగిపోయి, తన్మయత్వంగా డాన్స్ చేస్తున్నారు. అన్నీ ఛేదించుకుని ప్రక్కనేవున్న కట్టా సుబ్బారావు దగ్గరకువెళ్ళాను.

### యాంగిల్ బావుందా ?

"చెంగయ్యా! ఈ యాంగిల్ బావుందేమో చూడు? ఆ యాంగిల్ బావుందేమో చూడు" అంటూ ఒకటే బిజీగా వున్నారు.

ధగధగ మని మెరిసిపోతున్న డిస్కో షర్టులో శోభన్‌బాబు. ఈక్వల్‌గా మెరుస్తున్న రూపాచక్రవర్తి డాన్స్ ప్రాక్టీస్ మొదలెట్టారు.

డాన్స్ డైరెక్టర్ ప్రకాష్ అసిస్టెంట్ సురేఖ ఎలా ఆ సీన్‌లో డాన్స్ చెయ్యాలో పదే పదే ఆడి చూపిస్తున్నారు. శోభన్‌బాబు ఫస్టు అటెంప్టులోనే స్టెప్స్ గ్రహించారు. కానీ రూపాచక్రవర్తి కాస్త ఆలస్యంగా స్టెప్స్ అందుకొంది.

సీన్ ఏమిటంటే మ్యూజిక్కుకు అనుగుణంగా శోభన్, రూపాచక్రవర్తి డాన్స్ చేస్తూ ఉంటారు.

అక్కడికి వచ్చిన జయసుధ వీళ్ళను చూసి, గబ గబా వాళ్ళ దగ్గరకు వచ్చి మాట్లాడాలి.

"నేను విజిల్ వెయ్యగానే మ్యూజిక్ ఆగిపోతుంది. అప్పుడు డైలాగ్స్ మొదలవుతాయి. ఓ.కె. అన్నారు కట్టా.

"ఒక రిహార్సల్ చేద్దాం. కమాన్ స్టార్ట్" అన్నారు కట్టా.

### కేక్‌లో ఓ కే

శోభన్, రూపాచక్రవర్తి డాన్స్ చేస్తున్నారు వాళ్ళతోపాటు పదిహేను మంది జంటలు స్టెప్స్ వేయడం మొదలెట్టారు.

జయసుధగబగబకోపంగాలోపలికివచ్చింది. దూకుడుగా మెట్లెక్కి వేదికమీదకెళ్ళి, మురళీ ! మురళీ ! అని పిలిచింది శోభన్‌ని ఉద్దేశించి.

సరిగ్గా అప్పుడే కట్టాసుబ్బారావు విజిల్ వేశారు. మ్యూజిక్ ఆగిపోయింది జయసుధ రూపాచక్రవర్తి మధ్య యుద్ధం జరుగుతుంది అంత వరకూ కెమేరాలోకి తలదూర్చి వున్న కెమెరామెన్ చెంగయ్య తల బయటికితీసి ఓ. కే. సార్ అన్నారు.

"అరె... సీన్ అవలేదు కెమేరాలోనుండి వాళ్ళను చూడవయ్యా!" అన్నారు "కేక్‌లో ఓ.కే చేస్తానండీ!" అన్నారు చెంగయ్య.

"కేక్‌లో ఓ.కే చెయ్యడమంటే ఏమిటి?" షూటింగు చూస్తున్న చెవిటి ఆసామి అడిగాడు జవాబు చెప్పినా సరిగ్గా వినబడదు.

"సైలెన్స్!" అసిస్టెంట్ డైరెక్టర్ శంకరరావు అరుపు. దర్శకుడు రెడీ అనగానే కెమేరా రెడీ అయింది యాక్టర్లూ రెడీ అయ్యారు.

### శోభన్ డాన్స్

డాన్స్ చేస్తున్న శోభన్‌బాబు రూపాచక్రవర్తి దగ్గరకు వచ్చింది జయసుధ మాంచి ఊపులో డాన్స్ చేస్తున్న శోభన్‌బాబు జయసుధ పిలుపును వినిపించుకోవడంలేదు.

"మురళీ!" అంటూ గట్టిగా పిలిచింది. అప్పుడు ఈ లోకానికి వచ్చిన మురళీ ఏమిటీ న్యూసెన్స్ అన్నట్లు చూసాడు.

"అత్తయ్యగారు మిమ్మల్ని యింటికి తీసుకురమ్మన్నారు!" తలదించుకుని అన్నది జయసుధ.

జయసుధ అధికారానికి ఒళ్ళు మండిన రూపాచక్రవర్తి. నాకు కాబోయే భర్త నాతో డాన్స్ చేస్తుంటే ఇంటికి రమ్మనడానికి నీకెంత ధైర్యమే?" అన్నది జయసుధతో.

"ఆ మాటే నేనూ అడుగుతున్నాను. అత్తయ్యగారి పర్మిషన్ లేకుండా ఆయన్ని యిక్కడకు తీసుకురావడానికి నీకెంత ధైర్యం!" ఎదురు ప్రశ్న వేసింది జయసుధ.

# స్టూడియో సంచారం

## పళ్ళు రాలేదా ?

ఆమాట యింకొకసారి అన్నా వంటే నీ పళ్ళు రాలగొడతాను!" హూంకరించింది రూపా.

"నీ పళ్ళే రాలతాయి జాగ్రత్త!" గర్జించింది జయసుధ.

"ఏది రాలగొట్టు చూస్తాను" సవాల్ చేసింది రూపా.

అయితే చూడన్నట్లు జయసుధ లాగి ఒక లెంపకాయి యిచ్చింది.

'కట్' అన్నారు దర్శకుడు.

మళ్ళీ "షాట్ రెడీ యాక్షన్!" దర్శకుని కేక.

## లవర్ కు కిరాయి

"రాధా! (జయసుధ) పదిమందిలో నా గీత (రూపా చక్రవర్తి)ను అవమానిస్తావా? ఏదో ఆపద్ధర్మంకొద్దీ గీత స్థానంలో నిన్ను నిలబెడితే, యిప్పుడు నిజంగా గీతకే పోటీపడతావా? నువ్వు నా లవర్ గా నటించినందుకు కిరాయి యిస్తానన్నా తీసుకోకుండా, నా యింట్లోనే తిష్ఠ వేసింది నన్ను పెళ్ళాడాలనా? అదే నీ ఉద్దేశ్యం అయితే..." కోపంతో మండిపడ్డాడు మురళి (శోభన్ బాబు).

"నా ఉద్దేశ్యం అది కాదు మిస్టర్! మీ అమ్మగారి ఆదరణ, ఆప్యాయత చూసింతర్వాత మానవత్వం వున్న మనిషిగా ఆవిడకు సేవచేస్తూ యిలా వుండిపోయాను కానీ మీరు పెట్టే తిండిగురించి కాదు. మీరు చూపించే ప్రేమగురించీ కాదు. ఇదేదో పెద్ద ఇంగ్లీషు దొరసానిలా ఎగిరిపడుతుంటేనన్ను తెలివి తక్కువ దద్దమ్మలా జమకడుతుంటే, నేనుదద్దమ్మనుకాను, పెద్దమ్మనే అని నిరూపించడం కోసరం పోటీపడ్డానే తప్ప, నాకు పెళ్ళి జరగదనీ కాదు. మొగుడు దొరకడనీ కాదు. వస్తా! గుడ్ బై" అన్నది జయసుధ విసురుగా వెళ్ళిపోతూ!

## అంతా గుడ్ బై

జరిగిన అవమానానికి రూపా చక్రవర్తికి ఏడుపు వచ్చినట్టయి, తనూ "గుడ్ బై" అని సుడిగాలిలా దూసుకుని వెళ్ళింది.

ఇలా యిద్దరు భామలు గుడ్ బైలు చెప్పి, వెళ్ళిపోవడంతో, తెల్లబోయిన శోభన్ బాబు అటూ ఇటూ పిచ్చి చూపులు చూసి, "అయితే నేనూ గుడ్ బై" అని వెళ్ళిపోతాడు.

ఇలా అందరూ వెళ్ళిపోవడంతో అక్కడ తియ్యడానికి సీన్ లేదు కాబట్టి, అర్జంటుగా దర్శకుడు "కట్" అన్నారు.


అయ్యో అలా నారీనారి నడుమ నలిగిన మురళిగాధ తెలుసుకోవాలంటే, ఆ సినిమాను చూస్తేగాని వీలుపడదు.

విష్ణుప్రియ ప్రొడక్షన్ వారి 'కోరుకున్న మొగుడు' చిత్రంలో ముఖ్య పాత్రధారులు.

శోభన్ బాబు, సత్యనారాయణ, నూతన్ ప్రసాద్, మాడా, లక్ష్మి, జయసుధ, రూపాచక్రవర్తి, రమాప్రభ, ఎన్. వరలక్ష్మి తదితరులు:

మాటలు: గొల్లపూడి, కెమెరా: చెంగయ్య, సంగీతం: రాజన్. నాగేంద్ర, కళ: వాలి కూర్పు: పి. ఎస్. వీరప్ప, నిర్మాత: జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి. దర్శకత్వం: కట్టా సుబ్బారావు.

—ఎల్యూ నారాయణరావ్



'నాలుగు స్తంభాలాట' వర్కింగ్ స్టిల్

## అన్నపూర్ణా పిక్చర్స్

అందమైన ఉద్యానవనంలో యింకా అందమైన ప్రేమ జంట "వయసే వెన్నెలగా పులకరించి పరిమళించి" అంటూ హుషారుగా

పాట పాడుతూ ప్రేమించుకుంటున్నారంటే చూసే వారికి నిజంగా కనువిందే.

## పగలే వెన్నెల

పట్టపగలు 'వెన్నెలగా' అని పాడుకుంటున్నారేమిటబ్బా అని ప్రక్కనే వున్న యిందిరాపార్కులోకి వెళ్ళేసరికి చుట్టూజనంమధ్య సరికొత్త యువజంట సురేష్, విజయశాంతి పాటపాడుతూ కన్పించారు. వారికి ఎదురుగా కెమేరామెన్ బాబా ఆజ్మీ, పైప్ పీలుస్తూ చిరునవ్వులతో బాపు

# స్టూడియో సంచారం

కన్పించారు.

ఓ పక్కనుండి వినిపించే పాటకు అనుగుణంగా స్టెప్స్ వేస్తున్నారు సురేష్, విజయ శాంతి. విజయశాంతి వేస్తున్న స్టెప్స్ కొంచెం స్పీడు పెరగడంతో అనుకున్న ఎఫెక్ట్ రావడంలేదని బాపు, "స్టెప్స్ చాలా ఫాస్ట్‌గా వేస్తున్నావమ్మా" అన్నారు.

## నమస్కారమమ్మా

బాపు టేకింగ్ చూస్తుంటే ఎంతో ముచ్చటేస్తుంది. ఎంతో సరదాగా చిన్నపిల్లాడిలా నవ్వుతూ ఆర్టిస్టులను నవ్విస్తూ అస్తమానూ ఆరిపోతున్న పైప్ ముట్టించు కుంటూ తనకు కావాల్సిన ఎఫెక్ట్ రాబట్టుకోవడం అందరినీ మూడ్ లోకి తీసుకొస్తున్నారు.

వయసులోనూ, నటనానుభవం లోనూ ఎంతో చిన్నవారైనా సురేష్, విజయశాంతిలతో అప్ప డపుడు నమస్కారం సార్, నమస్కారం అమ్మ అని బాపు అంటుండడంతో వారు నవ్వుకో వడం యిలా సాగిపోతుంది షూటింగ్.

గిరి గీసుకున్నట్టుగా కనిపిస్తారు కొందరు దర్శకులు. ఎంతో సింపుల్‌గా ఉండే బాపుగారు సెట్‌లో ఎంతో గొప్పగా అని పిస్తారు.

## యాక్షన్ కావాలా

డాన్స్ డైరెక్టర్ తంగప్పన్ సురేష్‌తో తమిళ యాసలో యాక్షన్ కావాలాసార్. కొంచెం వెనక్కు కాలు అని స్టెప్స్ ఎలా వేయాలో తన అసిస్టెంట్స్ లక్ష్మి, ధర్మరాజులతో చేసి చూపించాడు



సురేష్, విజయశాంతి
అన్నపూర్ణా పిక్చర్స్

యాక్షన్ కావాలి అని తంగప్పన్ వుద్దేశ్యం అని చెప్పాడు.

## రైట్-లెఫ్ట్

కెమెరామెన్ బాబా ఆజ్మి చెప్పిన ఫోజులో సురేష్ విజయి శాంతి ఒకరినొకరు ఆనుకొని ఒకరు నిల బడ్డారు. వెంటనే బాపు సురేష్‌తో "లెఫ్ట్ రైట్. కొంచెం లెఫ్ట్" అని పొజిషన్ సరిజేసి "ఒకమాటు రిహార్సల్ చూసుకుందాం. నెట్టు వుందికదా అక్కడే నిలబడాలి" అన్నారు."

"యాక్షన్ కావాలా సార్" అంటున్నాడు. యితనేమైనా యాక్షన్ యిస్తాడా అని షూటింగ్ చూడ్డానికి వచ్చిన ఓ వ్యక్తి అడిగాడు.

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ సూర్యనారాయణ నవ్వుతూ యాక్షన్ కావాలా సార్ అంటే కావాలని కాదు. డాన్స్‌లో

"శాంతి ఎక్కడమ్మా నిల బడేది. కొంచెం హుషారుగా వుండాలి. సురేష్ రెండో పొజి షన్‌లోకి రా" అనడంతో సురేష్ వెళ్ళి విజయశాంతిని ఆనుకొని నిలబడ్డాడు.

ఆ ఫోజు చూసిన బాపు నవ్వు కుంటూ "ఎక్కడుంటావమ్మా శాంతీ, వెనక్కి యింకా వెనక్కి వుండాలి" అన్నారు.

## జెస్ట్ ఛేంజ్

"నేను ఎక్కడ నిలబడాలో నాకు తెలియడంలేదు సార్" అని సురేష్ అడుగుతున్నాడు.

"సురేష్ కమాన్ ఫైనల్ టేక్" అని బాబాఆజ్మి అనడంతో "వాట్ ఫైనల్ బాబా. జెస్ట్‌ఛేంజ్" అని బాపు చెప్పారు. అప్పటికే సూర్యుడు నడినెత్తి మీదకు వచ్చాడు.

ప్రొడక్షన్ సూర్యనారాయణతో బాపు "భోజనా లొచ్చాయా" అని అడిగితే యింకా ఆలస్యముందని తెలిసింది.

ఫైనల్ షాట్ ఓ. కె. చేద్దా మనుకునే లోపలే దూరంగా కెమెరా యాంగిల్‌లోకి ఓ జంట చెట్ల చాటునుండి వచ్చారు. కట్ కట్ అన్నారు బాపు.

అన్నపూర్ణా పిక్చర్స్
దర్శకుడు బాపు





అన్నపూర్ణా పిక్చర్స్ సురేష్, డాన్స్ డైరెక్టర్ తంగప్పన్, విజయశాంతి, లక్ష్మి

# స్టూడియో సంచారం

## హైదరాబాద్‌లో ఆంగ్ల చిత్రం షూటింగ్

హైదరాబాద్‌లో హిందీ చిత్రాల షూటింగుల జోరు ఎక్కువగావుందంటే ఆశ్చర్యంగా వుంటుంది కాని యిది నిజం.

స్టూడియో అద్దెలు, హోటల్ రేట్లు బొంబాయిలోకన్న హైదరాబాదులో తక్కువగా వుండడంతో పాటు తారల కాల్షీట్లు కూడా ఒకేసారి అందుబాటులో వుంటాయనే దృష్టితో హిందీ చిత్ర నిర్మాతలంతా హైదరాబాద్‌వైపు మొగ్గు చూపుతున్నారు.

హిందీ సినిమాలకే కాదు ఇంగ్లీషుసినిమాలకుకూడా హైదరాబాదు బాగుంటుందనడానికి నిద

### సురేష్ లక్కీ ఫెలో

సురేష్ అటు ప్రక్కకి తిరగడంతో "యిటు చూస్తావేంటయ్యా సురేష్" అని బాపు అనడంతో కరక్టే చూసానండి. కావాలంటే యింకోషాట్ తీసుకొందాం, వన్ మోర్ ప్లీజ్ అంటూ రిక్వెస్ట్‌చేసాడు సురేష్.

పర్వాలేదులే. బాగానే వచ్చింది అని బాపు సురేష్‌తో విజయశాంతి జడ పట్టుకో అని చెప్పి సురేష్ 'లక్కీఫెలో' అంటూ నవ్వసాగాడు

"మది కళ్యాణశుభవేళలో యిది వసంత శుభవేదికా' అనే చరణం చిత్రీకరిస్తుండగా చుట్టూ జనం ఎక్కువైపోయారు.

పోలీసులున్నప్పటికీ వారిని కంట్రోల్ చేయలేకపోతున్నారు.

### ధంధం ఢఢక్

షుమారు ఆరేడు షాట్స్ తీసినా అనుకున్న ఎఫెక్ట్ రావడం లేదని నృత దర్శకుడు తంగప్పన్ స్టెప్స్‌కు కోడ్‌లా డండం డఢక్ డండం డఢక్ అని చెప్తుంటే జనమంతా అదే బిట్స్‌ను రిపీట్ చేయసాగారు.


"మళ్ళీచేస్తారు మళ్ళీచేస్తారు. కన్‌ఫ్యూజన్ ఎందుకో అర్థం కావడంలేదంటూ బాపు గట్టిగా అనడంతో సురేష్ విజయశాంతి. 'సారీసార్' అంటూ కరెక్ట్‌గా స్టెప్స్‌వేసి చూపించారు. ఏదో టేక్‌ను ఓ.కే. చేశారు దర్శకుడు బాపు.

అంతలో లంచ్‌బ్రేక్ అవడంతో షూటింగ్ కేన్సిల్ చేసి యూనిట్ వాళ్ళందరూ భోజనాలకి సిద్ధమయ్యారు.

అప్పుడే రమాప్రభ శరత్‌బాబు అక్కడికి వచ్చి దర్శకుడితో కొంత సేపు మాట్లాడి మళ్ళీ వెళ్ళిపోయారు.

తరువాత పాట చిత్రీకరణ జూపార్కులో తీస్తామన్నారు బాపు. యింతకూ యిది ఏ చిత్రంలోని సన్నివేశమో చెప్పలేదుకదూ. అన్నపూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌వారు నిర్మించే యీ చిత్రానికి దుక్కిపాటి మధుసూధనరావు నిర్మాత.

కెమెరావ్యూ ఫైండర్‌లోంచి చూస్తున్న దర్శకుడు బాపు.



# స్టూడియో సంచారం


'హీట్ అండ్ డస్ట్' దర్శకుడు జేమ్స్ ఐవరీ, రత్నాపాఠక్ క్లాప్ బాయ్ హోమర్.

యూనిట్ సభ్యులు.

ర్శనం హీట్ అండ్ డస్ట్ చిత్ర. నిర్మాణమే.

యిటీవల ప్రారంభమైన యీ ఆంగ్ల చిత్రం షూటింగ్ చార్మినార్ ప్రాంతంలోని చార్ మొహల్లా ప్రాంతంలో జరుగుతుందని తెల్సి షూటింగ్ వివరాలు కనుక్కుందామని వెళ్ళేసరికి

ఆప్రాంతంలో షూటింగ్ జరుగుతున్నట్లుగా ఏమాత్రం హడావిడి కనిపించలేదు. మామూలుగా యింట్లో ఏవోపనులు చేసుకుంటున్నట్లుగా మాత్రమే కిన్పించారు

## లైటింగ్

పరీక్షగా చూస్తే అపుడు కనపడుతుంది మనకో కెమెరా.

షూటింగ్‌లో ఉపయోగించే లైట్లుకాని, జనరేటర్లుకాని ఫ్యాన్‌లుకాని ఆర్క్ లాంప్స్‌గాని ఏమీ కిన్పించడంలేదు. చివరకు తమ అభిమాన తారల చుట్టూ మూగే అభిమానులూలేరు.

## డైరెక్టర్


రెండే రెండు రిఫ్లెక్టర్లు మాత్రం వున్నాయి. ఎంతో పేరు ప్రఖ్యాతులున్న దర్శకుడు జేమ్స్ ఐవరీ ఎంతో నిరాడంబరంగా వున్నాడు. ఆర్టిస్టులతో దర్శకుడిగా కాకుండా ఒక స్నేహితుడిగా ఆర్టిస్టులతో కలిసిమెలిసి వుంటూ తీయబోయే షాట్ గురించి చర్చిస్తూ కిన్పించారు.

డాక్టర్ జివాగోలో నటించి అకాడమి అవార్డు పొందిన ప్రముఖ కథానాయిక జూలీక్రిష్టీ వరండాలో ఎదురుగా కూర్చుంది. క్రిష్టీతోపాటు రత్నాపాఠక్, చేక్ మికిమ్‌లకు దర్శకుడు జేమ్స్ ఐవారీ సూచనలిస్తున్నాడు.

కొంతమంది దర్శకులు, తాను దర్శకుడ్ని అనే భావంతో రిజర్వ్‌గావుంటారు. షాట్ పూర్తి కాగానే దూరంగా వెళ్ళి ఏదో ఆలోచిస్తున్నట్లుగా కూర్చుంటారు

కాని జేమ్స్‌ఐవారీ మాత్రం అలా కాకుండా ఆర్టిసులతోపాటే నేల మీద కూర్చుంటూ అక్కడేవారికి సూచనలిస్తాడు.

అకాడెమీ అవార్డుపొందిన ప్రముఖ కెమెరామెన్ వాల్టర్ మామూలు లైటింగ్‌లోనే సీను తీయడం ప్రారంభించారు. లైట్లు సరిగాలేవనో, ఫోకసింగ్ సరిగా లేదనో వంకలు చెప్పే కెమెరా


దర్శకుడు జేమ్స్ ఐవరీ 'హీట్ అంగ్ డస్ట్'

## మైకంలోనే దర్శనం

దిలీప్ కుమార్‌ని చూసేందుకు అభిమానులు యిప్పటికీ విపరీతంగా వస్తుంటారు.

వీరందరి బారినుండి తప్పించుకుసేందుకు దిలీప్‌కుమార్ తెలివైన పని చేశారు. అభిమానులను




రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో మాత్రమే కలుస్తారు.

అభిమానులు వచ్చి దిలీప్ యింటిముందు దర్శనం కోసం ఎదురు చూస్తూ వుండగా అంతలో మైకులోనుండి కొన్ని మాటలు దిలీప్ గొంతు ద్వారా వినపడ్తాయి అవి—

మీరంతా నన్ను చూసేందుకు యింత దూరం వచ్చినందుకు చాలా సంతోషం. ప్రస్తుతం నేను నైట్ డ్రస్సులో వున్నాను కాబట్టి మీ ముందుకు రాలేను. యిందుకు నన్ను క్షమించాలి—అని.

## స్టూడియో సంచారం

మెన్‌లకంటే వాల్టర్ ఎన్నోరెట్లు సింపుల్‌గా కన్పించాడు.

అసిస్టెంట్ డైరెక్టర్ షూటింగ్ వున్న వారినుద్దేశించి సీన్ ప్రారంభించబోయే ముందు కీప్ క్వయిట్ ప్లీజ్ అని మాత్రం అప్పుడప్పుడు అంటున్నాడు.

మన చిత్రాల్లో షూటింగ్‌లో వున్నప్పుడు సైలెన్స్ అనో, విజిల్ వేయడమో చేస్తుంటారు. సైలెన్స్ అని దర్శకుడు మొదలు కొని బాయ్‌వరకు అలా ఓ రెండు మూడు నిమిషాలు అరుస్తూనే వుంటారు.

ప్రతిషాట్‌ను ఒకే టేక్‌లో ఓ.కె చేస్తున్నారు దర్శకుడు, నటీనటులు.

### క్లాప్‌బోర్డు

కంటిన్యూటీ తెలుసుకునేందుకు వీలుగా ఉపయోగించే క్లాప్‌బోర్డు పైన ప్రొడక్షన్ కంపెనీపేరు, చిత్రం పేరు, షాట్ నెంబరు, సీన్ నెంబరు యివన్నీ వరుసగా వుంటాయి

కాని యీ చిత్రంలో ఉపయోగించే క్లాప్‌బోర్డుపైన డైరెక్టర్, ఫొటోగ్రాఫర్ అని మాత్రమే రాసివుంది.

దర్శకుడికి చిత్రంలో కంటిన్యూటీ చూసేందుకు వీలుగా జేన్ బక్ అనే ఆవిడ అసిస్టెంట్. ఎప్పటికప్పుడే తరువాతి షాట్ గురించి డైరెక్టర్‌కు చెపుతూ సహాయపడుతుంది.

యీ చిత్రంలో ఓ ముఖ్య పాత్రను పోషిస్తున్న జాకీర్ హుస్సేన్ షూటింగ్‌లో యూనిట్ వారికి సహాయపడుతూ కనిపించాడు.

కెమెరామన్ వాల్టర్ లస్సాల్లీ, చక్‌మికంగ్రామ్. 'హీట్ అండ్ డస్ట్'




### సహజత్వం

విదేశాలనుండి వచ్చి హైద్రాబాద్‌లో చిత్రం తీయాల్సిన అవసరం ఏమిటని డైరెక్టర్ జేమ్స్ ఐవొరీనీ అడిగితే ఎంతో నెమ్మదిగా జవాబిస్తూ యీ చిత్రకధ 1923 సంవత్సరానికి సంబంధించింది.

యిద్దరు అమ్మాయిలు ఇంగ్లాండునుండి హైద్రాబాద్‌కు వలసవచ్చి వేర్వేరు దృక్పధాలతో స్వతంత్రంగా జీవిస్తుంటారు. సహజత్వంకోసం యిక్కడ యిలాంటి యిరుకైన పాడుపడ్డ యిళ్ళలోనే చిత్రం తీయదల్చుకున్నాం అని చెప్పారు.

మర్చంట్ ఐవొరీ ప్రొడక్షన్స్ పతాకంపై "రూత్ జబ్‌వాలా నవల ఆధారంగా యిస్మాయిల్

'హీట్ అండ్ డస్ట్' దర్శకుడు జేమ్స్ ఐవరీతో చక్‌మికంగ్రామ్, జూలీ క్రీస్టి, రత్నాపాతక్



### పద్మినీ మోజు

ఇన్సాఫ్‌కా తరాజు', 'గెహరాయీ' చిత్రాల్లో దాదాపుగా నగ్నంగా నటించి సంచలనం కలిగించడమే కాకుండా బ్రిటీష్ యువరాజు ప్రిన్స్ చార్లెస్‌ను బహిరంగంగా ముద్దాడి యావత్




భారత దేశంలోనూ, విదేశాల్లోనూ అనతికాలంలో ఎక్కువ ప్రచారం పొందిన నటి పద్మిని కొల్హాపురికి విచిత్రమైన కోరిక ఒకటి వుంది.

హిందీ పరిశ్రమలో ఎందరో కొత్త తారలు పద్మిని కొల్హాపురి ప్రక్కన హీరోగా నటించి పేరు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తే పద్మిని మాత్రం అందాల నటుడు కమలహాసన్ను వలచుకొని అతనితో ఒక చిత్రంలోనైనా నటించాలని కలలు కంటుంది. *

## స్టూడియో సంచారం

మర్చంట్ నిర్మించే యీచిత్రం హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఒకేసారి నిర్మిసున్నారు. హిందీ చిత్రంలో శశికపూర్, జెన్నీఫర్ కపూర్, తర్లా మెహతా, మొదలగువారు నటిస్తున్నారు.

ఏప్రిల్ నాటికి షూటింగ్ పూర్తిచేసి ఎడిటింగ్ రీరికార్డింగ్ లండన్‌లో జరిపి సెప్టెంబరు నెలాఖరుకు చిత్రం విడుదల చేస్తామని నిర్మాత తెలియజేశారు.

## హైదరాబాద్‌లో విశ్వనాధ్ చిత్రం

అక్కడకు వెళ్ళేసరికి సాక్షి రంగారావు అనుపమను చూపిస్తూ, రెండు చేతులు జోడించి దీనంగా గిరీష్‌తో ఏదో మాట్లాడుతున్నాడు.


సాక్షిరంగారావు అలా బ్రతిమిలాడటం ఏంటని సందేహం వచ్చి దగ్గరకు వెళ్ళేసరికి, "పెళ్ళయిన పది మాసాల్లోనే పసుపు కుంకుములకు దూరమై ఇంటికొచ్చింది. గంపెడు సంసారం మాది. దీన్ని, కాలేజీలో చేర్పిస్తే దాని బతుకు అది బతుకుతుందని ఆశ. మీరే అమ్మాయిని బ్రతికించినవాళ్ళవుతారు"

గిరీష్ కాలేజీలో సీట్లు ఇప్పించే కార్యక్రమం ఏమైనా చేపట్టాడా అనే సందేహం వచ్చి, ప్రక్కనే వున్న దర్శకులు విశ్వనాధ్‌గారిని అడిగాను.

విశ్వనాధ్ అదేం కాదండీ, గిరీష్ తండ్రి సత్యనారాయణ ఒక రాజకీయ నాయకుడు అతని పేరు అంకెల ఆదిశేషయ్య. కాలేజీల్లో సీట్లదగ్గరనుంచి పితంతువులైన



సరిత, రాజీవ్ 'కోకిలమ్మ'



'మెహెందీ రంగ్ లాయెగీ' పెట్లో దాసరి, రేఖ

## ప్రకటనలమీద తారల బొమ్మలు

రోడ్డుమీద నడిచి వెళుతుంటే రకరకాల ప్రకటనలు కనిపిస్తూ వుంటాయి.

ఉదాహరణకు, ఒక ప్రకటనపై జ్యోతిలక్ష్మి బొమ్మ నవ్వుతూ వుంటుంది. బొమ్మ ప్రక్కగా, "ఎల్లప్పుడూ 'ఎక్స్' మార్కు బీడీలనే వాడండి" అని వుంటుంది. బొమ్మకీ, ప్రకటనకూ ఏ మాత్రం పొత్తు వుండదు.

తారల బొమ్మల్ని ఆసరాగా చేసుకుని, వాళ్ళ అనుమతి లేకుండా, తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆరాటపడతారు వ్యాపారస్థులు. ఇలాగే నటి లక్ష్మి బొమ్మనువేసి, ప్రక్కన—

'ఎల్లప్పుడూ శరవణా బార్ సోపులను వాడండి. మురికిని పోగొడుతుంది. బట్టల్ని తెల్లగా చేస్తుంది' అన్న ప్రకటన వచ్చింది.




లక్ష్మి ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, "ఇవన్నీ మా అనుమతి లేకుండా వీళ్ళు ఇలా వేస్తున్నారు. అందుకే వాళ్ళందరికీ లీగల్ నోటీసులిచ్చాను. ప్రకటనల్లో నా బొమ్మను తొలగించమని. ఒక్క లక్స్ సోప్‌వాళ్ళే మాచేత సంతకం పెట్టించుకుని, మా అనుమతితో ప్రకటనల్లో బొమ్మను ఉపయోగిస్తారు" అన్నది లక్ష్మి. ❋

## స్టూడియో సంచారం

లడవాళ్ళకు పెళ్ళిళ్ళు చేయించే బాధ్యత కూడా అతనే తీసుకుంటాడు. గిరీష్ అతని పెద్దకొడుకు అన్నారు.

సాక్షి రంగారావు గిరీష్‌ను బ్రతిమిలాడి ఎలాగైనా సత్యనారాయణకు రెకమెండ్ చేయమంటూ ప్రాధేయపడే సీన్ అది అన్నారు దర్శకుడు.

### గాంధేయవాది

ఖద్దరు బట్టలు ధరించి, పైన గాంధీ టోపీతో, చేతిలో సిగరెట్ భుజంపైన మూడురంగుల ఖద్దరు కండువాతో అచ్చమైన గాంధేయ వాదిగా హాల్లోకి వచ్చారు.

విశ్వనాధ్ చదువుతున్న సినిమా పత్రికనుచూసి "పత్రిక గెటప్ బాగుంది. పరిశ్రమలోనూ, పాఠకుల్లోనూ యింత త్వరగా అభిమానాన్ని సంపాదించుకున్న పత్రిక యింకోటి లేదేమో" అన్నారు.

ఏం సార్. మీరు అమ్మాయిలకు కాలేజీల్లో సీట్లు కూడా యిప్పిస్తారటకదా. ఏమైనా రికమెండేషన్‌కు మీ దగ్గరకు రావాలనుకుంటున్నాం అని సత్యనారాయణతో అనగానే అబ్బే అలాంటిదేమీ లేదు యిది సినిమాలో సీన్ మాత్రమే అన్నారు.

అంతలోనే దర్శకుడు విశ్వనాధ్ షాట్ రెడీ అనడంతో సత్యనారాయణ. సాక్షిరంగారావు, అనుపమ, గిరీష్, రాళ్ళపల్లి రెడీ అయ్యారు.

### ప్రాముఖ్యం

గుర్నాధం అంటూ సత్యనారాయణ పిలవడంతో అంతవరకు సినిమాపత్రికను చదువుతున్న రాళ్ళపల్లి "ఏటండయ్యా" అంటాడు

"సంవత్సరం క్రితం భర్త పోయాడంటున్నారు. కొన్ని సంవత్సరాల క్రిందట భర్తలుపోయిన వాళ్ళెందరో వున్నారు. ముందు వారికి ప్రాముఖ్యం యివ్వాలికదా" అని సత్యనారాయణ. అనడంతోనే

"మీమీదే ఎన్నో ఆశలు పెట్టుకొన్నాం" అంటూ సాక్షి రంగారావు బ్రతిమాలుతుండగా "యిపుడేం లాభంలేదు అమ్మాయ్ మీ నాన్ననుతీసుకెళ్ళు అని అనుపమతో చెప్పి వాళ్ళను బలవంతంగా బయటికి వెళ్ళేట్లుగా చేస్తాడు.

మళ్ళీ 'ఒరేయ్ గుర్నాధం బయటయింకెవరయినావున్నారా?'

"అయ్. ఎవరూ లేరండి" జవాబిచ్చాడు గుర్నాధం.



కృష్ణ
'పగబట్టిన సింహం'



జ్యోతి, విజ్జిబాబు 'మల్లెపందిరి'

# స్టూడియో సంచారం



## ఇంట్లో గలాటా....

నరనారాయణ కంబైన్స్ వారి డాక్టర్ సినీయాక్టర్ చిత్రం షూటింగ్ షావుకారుజానకియింట్లో జరుగుతుంది. ఆ వేళ జర్నలిస్టులు కూడా షూటింగ్ లో పాల్గొనే సన్నివేశం.

చిత్రం దర్శకురాలు విజయ నిర్మల మేడమీదనుండి అల్లు రామలింగయ్య, సుభాషిణి మీద షాట్ తీస్తున్నారు. పాత్రికేయుల్ని చూడగానే శ్రీమతి జానకి ఎంతో ఆప్యాయంగా పలకరించి, యిలా కలుసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు.

"ఈ మధ్య మేమూ తెగ నటించేస్తున్నామండోయ్" అంటూ ఛలోక్తి విసిరారు ప్రముఖ జర్నలిస్టు మోహన్ కుమార్ గారు.

మాటలసందర్భంలో అత్యంత అధునాతనమైన సుందర భవనమంటే మీయిల్లు అని కొంత మంది పాత్రికేయులు పైకి, మరి కొంతమంది లోలోపలే మెచ్చుకుంటూ, కళ్ళకు రెప్పయివ్వకుండా నాల్గువైపులా కలియ చూడ సాగారు.




అందరం ఆ ఆనందంలోపాలు పంచుకుంటూండగా, హఠాత్తుగా ఠప్, ఛళ్ళు, టపటపమన్న శబ్దం కర్ణ కఠోరంగా వినిపించగా, అందరం అదిరిపడి, ఆదరా బాదరాగా గుమ్మందగ్గరకువెళ్ళాం. భవనం ముందున్న పోర్టికో సీలింగ్ కు బిగించివున్న నీలి గాజు పలకపై ఓ టెక్నీషియన్ ఝూమ్మంటూ నిలబడి, షూటింగ్ గొడవలో వున్నాడు.

ఆ టెక్నీషియన్ మీద కోపం తోనో, లేక అతనిబరువు తట్టుకో లేకో, గాజుపలక విరగడం, పలకను చూడగానే వియద్గంగలా కోపం జానకి ముఖంలో పెల్లుబికింది. ఆగ్రహంతో కంపించింది.


"ప్రాణప్రదంగా చూసుకుంటున్న యింటికి ఏం జరిగినా నా ప్రాణం విలవిలలాడుతుందండీ! అయినా, నా బాధ వీళ్ళకేం తెలుస్తుంది లెండి!" అన్నారు మాతో విరిగిన ముక్కల్ని చూస్తూ నవ్వుతున్న మరో టెక్నీషియన్ని త్రీవంగా చూస్తూ. ✻

పెళ్ళికాని అమ్మాయిలంతా తొందరపడిసత్యనారాయణదగ్గరకు వెళ్ళారు. ఆయన నిజంగా పెళ్ళిళ్లు కుదిర్చే రాజకీయ నాయకుడు కాదు.

ఈ సీన్ ప్రశాంతి క్రియేషన్స్ ప్రొడక్షన్ 'నంబర్ వన్' చిత్రం లోనిది.

ఈ చిత్రంలోఇంకా చిరంజీవి, సుమలత, సుధాకర్, అల్లు రామలింగయ్య, రమణమూర్తి, వంకాయల, హేమసుందర్, తులసి, నిర్మల, పుష్పకుమారి నటిస్తున్నట్టు దర్శకుడు విశ్వనాధ్ చెప్పారు.

▲ ప్రశాంతి క్రియేషన్స్ అనుపమ ▼ పూర్ణిమ, నరేష్‌కుమార్, ప్రదీప్, 'నాలుగు స్తంభాలాట'




### ముసలాడ్ని బాబు

సినిమా పత్రిక ఫొటోగ్రాఫర్ విశ్వనాధ్‌ను ఫొటో తీయబోతుండగా నెమ్మదిగా "నేను ముసలాడ్ని బాబూ! నాకు [illegible]మరుంది. నా ఫొటో తీయకండి" అంటూ వారించారు.

వి. వి. శాస్త్రి నిర్మాత, కె.విశ్వనాధ్, కె వి.మహదేవన్, గొల్లపూడి, వేటూరి, వీటూరి, లోక్‌సింగ్, జి. జి. కృష్ణారావు, తోట, నందూరి విజయ్, బాబూరావు తెరవెనుక సూత్రధారులు.

—వెంకటరావు

✻ ✻ ✻


కుమార్ గౌరవ్
విజయత

filmotsav 82

# ది ఇన్సిడెంట్

## (జపనీస్ ఫిల్మ్)

మరణించినవాళ్ళు ఎప్పుడు మంచివాళ్ళే! ఆ మరణానికి కారకులయినవాళ్ళని ఘోరంగా శిక్షించాలంటుందీ లోకం. కానీ ఆ మరణించిన వ్యక్తి ప్రవర్తన, గుణం ఎటువంటిది? ఏ పరిస్థితుల్లో ఆ మరణం సంభవించిందీ లోతుగా వెళ్ళి ఆలోచించదు. అందులోనూ చనిపోయింది ఇరవైమూడేళ్ళ అమ్మాయి!!

హిరోషి అనే యువకుడ్ని కోర్టులో ప్రవేశపెట్టగానే జనం అంతా అతడి మొహంమీద ఉమ్మి వేయటానికి తయారవుతారు. సకాయ్ అన్న అమ్మాయిని చంపినందుకు అతడిమీద నేరం ఆపాదించబడుతుంది. అతడు కూడా, తనే ఆ నేరాన్ని చేసానని వప్పుకుంటాడు. అతడు కత్తితో పొడుస్తూ వుండగా ఒక వ్యక్తి చూసేడు కూడా. ఇక కోర్టు శిక్ష వేయటమే తరువాయి.

కానీ హిరోషి ఎందుకు ఆమె మరణానికి కారణభూతుడయ్యాడు అన్నది కోర్టులో తెలుస్తుంది. కోర్టున్న అన్ని సినిమాల్లోలాగే ఇందులో కూడా ఫ్లాష్‌బ్యాక్‌లో... వాదప్రతివాదనలు మొదలౌతాయి.

సకాయ్, యొషికో అక్కాచెల్లెళ్ళు. ముద్దాయి చెల్లెల్ని ప్రేమిస్తాడు. వాళ్ళిద్దరిదీ అందమైన జంట. తొందరలోనే పెళ్ళి చేసుకోవాలనుకుంటారు కూడా! వాళ్ళ ప్రేమ, ఆ లాలిత్యం అక్కయ్య అయిన సకాయ్‌కి దుర్భరంగా వుంటుంది. ఆమె అప్పటికే ఒకసారి ప్రేమలో పడి మోసపోయింది. అయితే అది ప్రేమకాదు. సెక్స్! ఆమె నడిపే బార్‌ని రక్షించే ఒక రౌడీలాంటి వ్యక్తితో సెక్స్‌తో కూడిన కలయిక అది. అది ప్రేమ కాదని తెలుసుకునే సమయానికి చెల్లెలూ హిరోషీల జంట కళ్ళబడుతుంది

ఆమె కూడా హిరోషిని ప్రేమిస్తుంది. అయితే ప్రేమలో అంతకుముందే అనుభవం వుంది కాబట్టి, జాగ్రత్తగా అతడిని టెంప్ట్ చేస్తుంది. ఆవేశాన్ని అణుచుకోలేక, ఆమెని అనుభవిస్తాడు అతడు. దాంతో చెల్లెల్ని వదిలెయ్యమని సాధించటం మొదలు పెడుతుంది. యొషికోని తప్ప మరెవర్నీ ప్రేమించలేననీ, ఆమెనే పెళ్ళాడతాననీ అంటాడు అతడు. "అయితే మరి నాతో ఎందుకు రొమాన్సు జరిపావు?" అంటుంది సకాయ్. అతడు ఆశ్చర్యపోతాడు. రొమాన్సుకి దారితీసే పరిస్థితులు కల్పించిన ఆమే అలా ప్లేటు తిప్పేసరికి! ఆమెతో వాదించటానికి అతడికి ఆధారాలు లేవు. ఆ సాయంత్రం వూరిబైట కొండమీద కల్సుకుందాం అంటాడు.

అక్కడ మళ్ళీ వాగ్వివాదం జరుగుతుంది. 'నామీద నీకున్నది ప్రేమా! ఇష్టమా?? నన్ను భార్యగా కాకపోయినా కనీసం ప్రేమికురాలిగానైనా స్వీకరించు. నన్ను దగ్గిరగా తీసుకో...." అంటుంది. ఆమె ప్రవర్తకి విసిగిపోయిన అతడు నువ్వంటే అసహ్యం- అంటాడు. ఆమె విసురుగా దగ్గిరకి రాబోతుంది. అతడు భయంతో కత్తి తీస్తాడు ఆమె అతిగుమారంలోకివచ్చి ఆగిపోతుంది.

అక్కడి ఆమె ఆలోచనల్లో మార్పువస్తుంది. ఒక్కసారిగా కళ్ళల్లో భావం మారిపోతుంది. ఎంత నిజమైన ప్రేమికుడు ఇతను కేవలం నోటిమాటగా 'నిన్ను ప్రేమిస్తున్నాను' అంటే చాలు, కాళ్ళముందు పడివుండే తనని, కాబోయే భార్యకోసం కాదంటున్నాడు. ప్రేమలో ఇంత నిజాయితీని ఆమె భరించలేకపోతుంది. తను అప్పటి వరకూ ప్రేమ పేరుతో అనుభవించింది ఎంత నికృష్టమో అర్థమవుతుంది. ఒక్కసారిగా కళ్ళనీళ్ళతో ముందుకొచ్చి అతడిని హత్తుకుపోతుంది! అతడు కత్తి అలాగే పట్టుకొని వుండటంతో-అది ఆమె గుండెల్లో కడుపులో గుచ్చుకొని మరణిస్తుంది.

వాదనలూ, ప్రతివాదనలూ విన్న తర్వాత జడ్జీకొచ్చిన సమస్య చాలా అపురూపమైనది. ఆమె మరణం యాదృచ్ఛికమా- చెయ్యాలనిచేసిందా? ఆమెదగ్గరికి వస్తున్న హిరోషీ కత్తి పక్కకి తీసేసి వుండాల్సింది. అలా చెయ్యలేదని ప్రాసిక్యూషన్ వాదన. ఇది ఆక్సిడెంటల్ అని డిఫెన్సువాదన.

చివరికి జడ్జీ ఒక నిర్ణయానికి వస్తాడు. అది ఎటువంటి మరణమైనా, అతడు వెంటనే పోలీసులకి తెలియబర్చలేదు కాబట్టి-అది నేరం క్రింద మూడు సంవత్సరాలు శిక్ష విధిస్తాడు. అతడి సిన్సియారిటీ తెలిసిన యొషికో అతడు బైటకివచ్చే రోజుకోసం ఎదురు చూస్తూ వుంటుంది. దాంతో చిత్రం పూర్తి అవుతుంది.

జైల్లో హిరోషి అనే మాటలు మనల్ని ఆలోచింపచేస్తాయి.

"....నేను నిజంగా తప్పు చేసానా? చేసేనేమో! ఆమె కొద్దిగా టెంప్ట్‌చేసి వుండవచ్చుగాక! నేను కంట్రోల్ చేసుకొని వుండాల్సింది. ఆమెకి ఇంకొకరితో అంతకుముందే శారీరక సంబంధం వుంది. అయినా నన్ను ప్రేమించిందేమో! నేను నిజంగా కత్తి పక్కకి తీసెయ్యాలనుకుంటే తీసెయ్యగలిగి వుండే వాణ్ణేమో....! అని అంటాడు.

హంగేరి చిత్రం 'ది సైరెంట్స్ హార్ట్' నుండి ఒక దృశ్యం




శాలామంది ఈ చిత్రాన్ని మొదటినుంచీ చివరివరకూ కుర్చీ అంచుల్లో కూర్చొని చూసేరు. ఇందులో హీరోషీ విలనా హీరోనా అన్నది ఈ సమీక్షకుడి జడ్జిమెంటుకి అందలేదు ఇప్పటి కూడా!

—యండమూరి వీరేంద్రనాథ్

అయిపోయింది

✻ ✻ ✻




# సినిమానిడివిపెరిగితే కట్‌చేసేదిమొదట కామెడీ గాళ్ళనే! — రాళ్ళపల్లి

విజయవాడలో 'అంగడి బొమ్మ' అవుట్‌డోర్ షూటింగ్ జరుగుతోంది. ఆ చిత్రంలో రాళ్ళపల్లి రిక్షావాడిగా నటించాడు.

షూటింగ్ స్పాట్‌నుంచి యూనిట్ అంతా ఉండేలాడ్జికి రెండు ఫర్లాంగుల దూరం ఉంటుంది. షూటింగ్ ఆరోజుకి ముగించుకున్నాక వి. మధుసూదనరావు రాళ్ళపల్లి రిక్షాఎక్కి—

"లాడ్జిదాకా నీ రిక్షాలో వెళ్ళాలనిపించింది" అన్నాడు.

రాళ్ళపల్లి 'సరే' అంటూ తొక్కడం ప్రారంభించాడు. మధ్య దారిలో రాళ్ళపల్లి రిక్షాకు ఎదురు వచ్చిన మరో రిక్షావాడు వీళ్ళను గుర్తుపట్టలేదు.

"ఏమవుతోందిరా అక్కడ" అంటూ రాళ్ళపల్లిని ప్రశ్నించాడు

"సూటింగ్ జరిగిపోతోంది అక్కడ" అంటూ వాడిలాగే సమాధానం చెప్పాడు రాళ్ళపల్లి.

రిక్షాలో కూర్చున్న మధుసూదనరావుకు నవ్వు ఆగలేదు. అది మిగతావారితో చెప్పినప్పుడు వాళ్ళు నవ్వుని ఆపుకోలేకపోయారు"

ఆంధ్రా అనగానే మీకేం గుర్తు వస్తుందని రాళ్ళపల్లిని అడిగితే చెప్పిన సంఘటన యిది జనంలో జనంలా కలిసిపోవడం ఎలానో రాళ్ళపల్లిదగ్గరే నేర్చుకోవాలి.

## రిచ్ దుస్తులు

"మీరు ఎక్కువ చిత్రాల్లో చొక్కాలేకుండా, చొక్కావుంటే పంచెవుండదు — చిన్న లాగు ఉంటుంది. మిగతా వాళ్ళలా మంచి డ్రెస్‌లో కనిపించరేం?"

"అది ఒక్కొరి అదృష్టం నాయనా! పాత్రలనుబట్టి దుస్తులు కదా! ఇప్పుడో సినిమాలో నటిస్తున్నాను. మంచి రిచ్ డ్రెస్. ఎప్పుడు ఏ సీన్‌లో నేను కనిపించినా ధగధగ లాడిపోతుంటాను. ఆసినిమా 'జగన్నాధ రథచక్రాలు' అంత రిచ్ దుస్తులు ధరించే ఆ పాత్ర 'బట్లర్'గాడు"

"మీకు అభిమాన నటులు ఎవరైనా ఉన్నారా?"

"ఎవరూ లేరు. ఎవరు బాగా చేసినా ఆనందించగలను"

"ప్రస్తుతం మన చిత్రాల్లో హాస్యానికిగల ప్రాముఖ్యం ఎంత?"

"హాస్యానికి ప్రాముఖ్యం కొద్దిమందే యిస్తున్నారు. హాస్యాన్ని రాసే రచయితలు కూడా తగ్గిపోతున్నారు డి. వి నరసరాజులాంటి ఒకరిద్దరు ఉన్నారు అంతే



## కామెడీలంటే

"వల్గారిటీ లేకుండా అందరినీ ఏదైతే నవ్విస్తుందో అదే కామెడీ. మనకి అంటే కమెడియన్‌కి కథలో ప్రాధాన్యత ఉండదు. కాబట్టి సినిమానిడివి పెరిగితే కట్ చేసేది మొదట కామెడీ గాళ్ళనే" అంటాడు రాళ్ళపల్లి.

సాంగ్ అండ్ డ్రామా'లో నాటకాలు ఆడుతూ, ఆడిస్తూ చిత్ర ప్రపంచంలోకి వచ్చిన రాళ్ళపల్లి ప్రస్తుతం 'పుణ్యభూమి కళ్ళు తెరిచింది' 'వీర బ్రహ్మం చరిత్ర' 'జగన్నాధ రథచక్రాలు' మొదలయిన చిత్రాల్లో నటిస్తున్నాడు.

✻ ✻ ✻


హీరోయిన్‌కు
కావల్సిన
గ్లామర్
నాలోవుంది
ఇంటర్వ్యూ

**1981** సంవత్సరం వెళుతూ—వెళుతూ ఓ కొత్త కథానాయికను తెలుగు పరిశ్రమకు అప్పగించి మరీ వెళ్ళింది—

ఆ కథానాయిక పేరు రాధ.

1980 వరకు త్రివేండ్రంలోని కల్లర అనే గ్రామంలో పదవ తరగతి వరకు చదువుకున్న రాధ మాతృభాష మళయాలం. తమిళ, ఇంగ్లీషు భాషలు బాగా తెలుసు—


తెలుగు మాత్రం అంతగా రాదు అని తెలిసి—ఈ మధ్య "మిస్టర్ విజయ్" సెట్లో రాధను కలసి

"ఏమండీ మీకు తెలుగు రాదా?" అని అడిగాను.

"అదే నా బాధ సారీ బాధ" అంటూ వచ్చీరాని తెలుగులో సమాధానం చెప్పింది.

# నా అందచందాల గురించి వస్తున్న లేఖలు చూస్తుంటే నా ఆనందానికి అవధులుండవు





"ఫర్వాలేదే, తెలుగు అర్థం అవుతోంది" అన్నాను. కొంచెం కొంచెం అర్థం అవుతుందన్నట్లు సైగలతో చెప్పింది.

తమిళంలో విడుదలయిన 'అలైగళ్ ఒయ్‌వదిల్లయ్' (సీతాకోకచిలుక) ఒక్క చిత్రంతో అనేక తమిళ చిత్రాలు. తెలుగులో నటిస్తున్న తొలి చిత్రం 'మిస్టర్ విజయ్' విడుదల కాకుండానే పలు తెలుగుచిత్రాల్లో నాయికై పోయి కూచున్న కుమారి రాధకు చలన చిత్ర సీమలో ఉజ్వల భవిష్యత్తు ఉంది.

ఈ వర్ధమాన తార శోభన్‌బాబుతో 'మిస్టర్ విజయ్', 'ఇద్దరు కొడుకులు' రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ తాజా చిత్రంలోను, నటరత్న యన్. టి. ఆర్. తో 'చండశాసనుడు' లోను ప్రస్తుతం నటిస్తున్నది.

## తొలి చిత్రంతోనే అపూర్వ ఆదరణ

రాధ మొట్టమొదటిసారిగా భారతీరాజా దర్శకత్వంలో నిర్మించబడిన "అలయ్‌గల్ ఒయ్ వదిల్లయ్" చిత్రంలో కథానాయికగా నటించింది.

తెలుగు సీతాకోకచిలుక చిత్రానికి తమిళ వెర్షన్ అయిన ఈ చిత్రం తమిళంలో విడుదలయి అఖండ విజయాన్ని సాధించి నటిగా రాధకు ఎంతో మంచిపేరు తెచ్చిపెట్టింది....

## టిక్-టిక్-టిక్ తో మరింత దగ్గర

తొలి చిత్రంతోనే రాధకు కొన్ని వేల సంఖ్యలో అభిమానులు తయారయ్యారు.

"ప్రతిరోజు చిత్రంలోని నా పాత్రను గురించి, నా అందచందాలను గురించి వస్తున్న లేఖలు చూస్తుంటే నా ఆనందానికి అవధులు ఉండడంలేదు—మొదటి చిత్రంతోనే యింతటి అపూర్వ ఆదరణ పొందుతానని నేను కలలో కూడా ఊహించలేదు. ఆ చిత్రం తర్వాత తమిళంలో కమలహాసన్ నాయకుడిగా నటించిన "టిక్—టిక్—టిక్" చిత్రం కూడా నటిగా నన్ను తమిళప్రేక్షకులకు మరింత చేరువయ్యేలా చేసింది" అంటూ తమిళ చిత్రరంగంలో తన స్థాన గుర్తించి తెలియపరిచింది.

## తమిళంలో నటిస్తున్న చిత్రాలు

శివకుమార్ హీరోగా పి. ఏ. ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్న 'ఆనందరాగం' పి.ఎ. ఆర్ట్స్‌వారు నిర్మిస్తున్న మరో చిత్రం 'కాలిక్ ఎన్న వేటి', దొరై దర్శకత్వంలో శివాజీగణేశన్ నాయకుడిగా నటిస్తున్న "తునై" చిత్రం, మనోజ్ క్రియేషన్స్‌వారి చిత్రం, గాయత్రీ ఫిలింస్‌వారి చిత్రం.

## గ్లామర్ కు లోటు లేదు

ఒకసారి చూసిన వారెవరికయినా వెంటనే మరోసారి చూడాలనిపించేంత అందం, ఆకర్షణ రాధలో ఉన్నాయి. యువతరం కలల కథానాయికగా రాధను వర్ణించడంలో తప్పులేదు. మన చిత్రాలలో కథానాయికకు కావలసినంత గ్లామర్ రాధలో ఉంది.

## నటనమీద ఆసక్తి

కేవలం గ్లామర్ కే పరిమితం

కాకుండా—నటనమీద ఉన్న ఆసక్తి 'మిస్టర్ విజయ్' చిత్రం నిర్మాణ సమయంలో తెలిసింది. ప్రతి సన్నివేశాన్ని ఒకటికి పది సార్లుచదువుకుంటూ, సన్నివేశాన్ని రక్తికట్టించడానికి రాధ చేస్తున్న కృషిని చూసినవారెవరైనా రాధకు నటనమీద మంచి ఆసక్తి ఉందన్న విషయాన్ని అంగీకరించక తప్పదు.



### నటిస్తున్న చిత్రాలు

సమతా మూవీస్ పతాకంపై కె. చటర్జీ కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్న మిస్టర్ విజయ్ చిత్రంలో మిసెస్ విజయ్‌గా, రవీంద్ర ఆర్ట్ క్రియేషన్స్ బేనర్‌పై తిమ్మారెడ్డి కృష్ణమూర్తి కట్టా సుబ్బారావు దర్శకత్వంలో నిర్మిస్తున్న ఇద్దరు కొడుకులు చిత్రంలో ఒక కోడలుగా, రాజ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారు కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మించే చిత్రంలోనూ నటిస్తుంది.

ఈ మూడు చిత్రాలలో అందాల నటుడు శోభన్‌బాబు కథనాయకుడు కావడం ఒక ప్రత్యేకమైన విశేషం.

ఈ మూడు చిత్రాలే కాకుండా 1982లో ఎన్. టి. రామారావు నిర్మించే స్వంత చిత్రంలోనూ రాధ కథానాయికగా నటిస్తున్నట్లు తెలిసింది.

### శోభన్‌బాబు మంచి స్నేహితుడు

వరుసగా మూడు చిత్రాలలో కథానాయకుడిగా నటిస్తున్న స్నేహితుడు. ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ అందరి మనసుల్ని ఆనందపరుస్తూ ఉంటారు—

కొన్ని కొన్ని సన్నివేశాలలో

## తెలుగు అభిమానులు రాసే ఉత్తరాలు చదువుకోటానికయినా నేను తెలుగు నేర్చుకుంటాను

శోభన్‌బాబుపై మీ అభిప్రాయం తెలియపర్చమని అడిగితే.

"శోభన్‌బాబుచాలామంచినటుడు-అంతకు మించి మంచి

నేను నటించేటపుడు...నేను సరిగా చేయలేకపోయినా, ఆయన నన్ను

ఎంకరేజ్‌చేస్తూ చక్కగానటించడానికి సహాయపడుతున్నారు—

అందుకే ఆయన అంటే నాకు ఎంతో అభిమానం ఉంది-నాకు మొట్టమొదటిసారి తెలుగులో అవకాశం యిచ్చిన నిర్మాత చటర్జీ, దర్శకులు కోదండ

రామిరెడ్డిగార్లకు, నటిగా నన్ను ప్రోత్సహిస్తున్న శ్రీ శోభన్ బాబుగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను." అన్నారు.

### తెలుగు చదవటం నేర్చుకోవడం అవసరం

1982 లో తన అందచందాలను, నటనా సామర్థ్యాన్ని తెలుగు ప్రేక్షకులు చూసి ఆనం

## విదేశీ సినీ చిత్రం

### గుర్రాలకి దూరం



ఆరడుగుల నాలుగంగుళాల పొడవుండే హాలీవుడ్ నటుడు క్లింట్ ఈస్ట్‌వుడ్ 'ది గుడ్ ది బేడ్ అండ్ ది అగ్లీ' అనే చిత్రం ద్వారా కౌబాయ్ హీరోగా ప్రేక్షకుల అభిమానాన్ని అందుకున్నాడు. ఆ తర్వాత 'ఫర్‌ఫిస్ట్‌ఫుల్ ఆఫ్ డాలర్స్' లాంటి అనేక కౌబాయ్ చిత్రాల్లో నటించాడు. ఆ చిత్రాల్లో గుర్రపు స్వారీ తప్పదు.

కాని క్లింట్ శరీరతత్వానికి జంతువులు ఎంతమాత్రం పడవు. జంతువుల దగ్గరకివెళితే తుమ్ములు వస్తాయి. చర్మం దురదపుడుతుంది. కళ్ళవెంట నీరు కారుతుంది. జంతువులంటే ఎలర్జీ ఈస్ట్‌వుడ్‌కి మరి ఇన్ని చిత్రాల్లో గుర్రాన్ని ఎలా ఎక్కగలిగాడు? రోజూ నిర్మాతలు క్లింట్ ఈస్ట్‌వుడ్‌కి డాక్టర్‌చేత ఏంటీ-ఎలర్జీ ఇంజక్షన్ ఇప్పించేవారు.

ఇప్పుడు కౌబాయ్ లలో నటించకుండా ఇతర సబ్జెక్ట్లని ఎన్నుకుంటున్నాడు క్లింట్ ఈస్ట్‌వుడ్.

—సత్యాదేవి

# హీరోయిన్ ఎప్పుడు పుట్టిందో?

ఈ మధ్య ఓ హీరోయిన్‌ను ఒక షూటింగ్‌లో కలసి ఇంటర్వ్యూ చెయ్యాలని వెళ్ళాను—

మీరు ఎన్ని చిత్రాల్లో నటిస్తున్నారు? అని అడిగాను

"తెలియదు. మా అమ్మకు తెలుసు" అని సమాధానం యిచ్చింది.

"సరే ఎన్ని చిత్రాలు అంగీకరించారు?" అని మళ్ళీ అడిగాను.


"అదీ తెలియదు" అని మళ్ళీ సమాధానం చెప్పింది. కనీసం మీ పుట్టినతేదీ అయినా మీకు తెలుసా? అని అడిగాను.

"నా పుట్టినతేదీ మా నాన్నకు తెలుసు. ఆయన చెప్తారు. అంటూ ఒక వ్యక్తిని పిలిచింది.

"మీ అమ్మాయి పుట్టిన రోజు మీకు తెలుసా?" అని ఆయన్ను అడిగాను.

"మా అమ్మాయి పుట్టినరోజు నాకు సరిగ్గా తెలియదు. వాళ్ళ అమ్మకు తెలుసు" అన్నాడు ఆయన.

"ఆవిడ ఎక్కడికి వెళ్ళింది?" అని అడిగాను.




"తెలియదు" అన్నాడాయన.

"పోనీ ఎప్పుడు వస్తుంది?" అని అడిగాను.

"ఎప్పుడొస్తుందో కూడ తెలియదు" అన్నాడు.

"ఆవిడ మీ భార్యకదా— అమ్మాయి విషయాలు మీకు మాత్రం వివరాలు తెలియవా?" అని అడిగాను.

"ఏమో మా అమ్మాయికే ఆవిడసంగతి కరెక్ట్‌గా తెలుస్తుంది. అమ్మాయిని అడిగి చూడండి" అన్నాడాయన.

"ఆవిడ సంగతి నాకెందుకు— మీ అమ్మాయి పుట్టినరోజు మీకు తెలియకపోవడం నాకు ఆశ్చర్యంగా ఉంది?" అని ఆశ్చర్యం వ్యక్తం చేసాను.

"మా అమ్మాయి పుట్టిన రోజుల్లో నేను కుటుంబ విషయాలు పట్టించుకునేవాడిని కాదు. టూర్‌లలో ఉండేవాడిని. అందువలన ఎప్పుడు పుట్టిందో సరిగ్గా తెలియదు"

"అనవసరంగా ప్రశ్నమీద ప్రశ్నవేసి నన్ను కన్‌ఫ్యూజ్ చేస్తున్నారు. రేపురండి నాకు తెలిసినవి ఏవయినా ఉంటే చెప్తాను" అంటూ చిరుకోపాన్ని ప్రదర్శించాడు.

"అఖ్ఖర్లేదు. మీగురించి అన్నీ తెలుసుకున్నాను అదే వ్రాస్తాను" అన్నాను.

"మేము ఏమీ చెప్పలేదుకదా! మీకు ఏం తెలిసింది? ఏం వ్రాస్తారు!" అని అడిగింది ఆ హీరోయిన్.

"ఏమీలేదు మీకు మీ నాన్నకు అసలు ఏమీ తెలియదు" అని వ్రాస్తాను అంటూ బయలుదేరి వచ్చేసాను. ✻

దించే మంచి రోజుకోసం ఎదురు చూస్తోంది.

"ఆ మంచిరోజు త్వరలో వస్తుంది కానీ ఈలోగా మీరు తెలుగు చదవటంకూడా నేర్చుకోవడం ఎంతైనా అవసరం" అని రాధతో చెప్పేసరికి—

"ఎందుకు?" అని ప్రశ్నించింది—

"మరి మీరు నటించిన తెలుగు చిత్రాలు విడుదలయిన అనంతరం మీ అభిమానులు వ్రాసే ఉత్తరాలు మీరు చదువుకోవాలంటే తప్పకుండా తెలుగు చదవటం రావాలి కదా!" అన్నాను.

అందుకు ఆమె నవ్వుతూ— "మీ అందరి ప్రోత్సాహంతో త్వరలో పూర్తిగా తెలుగు నేర్చుకుంటాను." అంటూ హీట్‌లో పాల్గొనడానికి వెళ్ళింది—

రాధకు మన ప్రేక్షకులలో ఎటువంటి ఆదరణ లభిస్తుందో త్వరలోనే తెలుసుకుందాం.

—విజయ్

✻ ✻ ✻



## జ్యోతిలక్ష్మి అంటే ఇష్టం

—లక్ష్మి




నాకు నచ్చిన బ్యూటిఫుల్ ఫిగర్ ఎవరని నన్నెవరన్నా అడిగారంటే, వెంటనే జ్యోతిలక్ష్మి అంటాను. ఆ ఒంపుసొంపులన్నీ భగవంతుడు ఆమెకిచ్చిన గిఫ్టు. అంత అందం నాకు మరొకరిలో కనిపించలేదు.

# న్యూస్ రీల్

## సారథిలో అన్నపూర్ణా

అతను నటించిన సినిమా కూడా చూడకుండా సురేష్‌ను నా చిత్రానికి కథానాయకుడిగా ఎన్నుకున్నాను" అన్నారు అన్నపూర్ణా పిక్చర్స్ దుక్కిపాటి మధుసూదనరావు.

"సురేష్ ప్రముఖ నిర్మాత గోపీనాథ్ కుమారుడు. మా యింటికి వచ్చినప్పుడు అతన్ని పరిశీలించి చూశాను. హీరోగా



అన్నపూర్ణా పిక్చర్స్ సుమలతకు సూచనలిస్తున్న దర్శకుడు బాపు

పనికి వస్తాడనిపించింది. వెంటనే అవకాశం ఇచ్చాను" అన్నారు మధుసూదనరావు.

అన్నపూర్ణా పిక్చర్స్ తర్వాతి చిత్రానికీ కూడా అతన్నే హీరోగా ఎన్నుకున్నారూ అంటే మధుసూదనరావు ఛాయిస్ గొప్పదే అయివుంటుంది.

అభిరుచిగల నిర్మాతగా మధుసూదనరావుగారికి మంచి పేరుంది. సురేష్‌ని హీరోగా బుక్ చేయగానే తోల్దిన్ని ఆఫర్లు వచ్చాయి. తెలుగులో అయిదారు చిత్రాలకు సురేష్ హీరోగా బుక్కయ్యాడు.

తమిళంలో పదకొండు చిత్రాల్లో నటించినట్టు సురేష్ చెప్పాడు.

బాపు దర్శకత్వంలో మధుసూదనరావు అన్నపూర్ణా పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ బానర్‌పై నిర్మిస్తున్న చిత్రం చివరి షెడ్యూలు సందర్భంగా సారథిలో ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేశారు.

దర్శకుడు బాపు, రచయిత ముళ్ళపూడి వెంకటరమణ, కెమెరా బాబాఆజ్మీ, శరత్‌బాబు, రమాప్రభ మొదలైన వారు సమావేశంలో పాల్గొన్నారు.

## మధుమలై అడవుల్లో ఏకలవ్య

కౌముదీ వారి "ఏకలవ్య" చిత్రం మొదటి షెడ్యూలు మార్చి 4 నుండి 12 వరకు ప్రసాద్ స్టూడియోలోనూ, 13 నుండి 27 వరకు మధుమలై అడవుల్లోనూ, ఊటీలోనూ జరుగుతుందని నిర్మాత ఎం. ఎస్. రెడ్డి చెప్పారు.

ఏకలవ్యుడిగా కృష్ణ నటిస్తున్న ఈ చిత్రంలో ఏకలవ్యుని ప్రియురాలు గౌరిగా జయప్రద, ఏకలవ్యుని తల్లి లలితాంబగా సుజాత, ద్రోణాచార్యులుగా గుమ్మడి, భీష్ముడిగా సత్యనారాయణ, ద్రుపదుడుగా నూతన్ ప్రసాద్.

రాజనర్తకిగా కవిత, అర్జునుడుగా శరత్‌బాబు, ధర్మరాజుగా చక్రపాణి, సహదేవుడుగా లక్ష్మీకాంత్, దుర్యోధనుడుగా ప్రసాద్ బాబు, కర్ణుడుగా రవికాంత్, అశ్వత్థామగా సుధాకర్, కృపిగా అన్నపూర్ణ, కావేరిగా కృష్ణవేణి, చిన్నాగా హాస్య పాత్రలో మాడా నటిస్తారు.

ఎం. ఎస్. రెడ్డి నిర్మించే ఈ భారీ వర్ణచిత్రానికి కథ: కొండవీటి వెంకటకవి, మాటలు : కొండవీటి వెంకటకవి, అప్పలాచార్య, పాటలు పద్యాలు: మల్లెమాల, సంగీతం: కె. వి. మహదేవన్, కెమెరా: ఎస్ ఎస్. లాల్, కళ : వాలి, భాస్కరరాజు కూర్పు: మార్తాండ్, అసోసియేట్ దర్శకుడు : శ్రీనివాసరెడ్డి, దర్శకత్వం: విజయారెడ్డి.

## శ్రీరామ్ ఫిలింస్

నిజంనిరూపిస్తా చిత్రాన్ని నిర్మించిన శ్రీరామ్ ఫిలింస్‌వారి ప్రొడక్షన్ నెం : 7లో మురళీమోహన్ కథానాయకుడిగా నటిస్తున్నారు.

ఈ చిత్రంలో తొలి సారిగా గీత ద్విపాత్రాభినయం చేస్తుంది. మురళీమోహన్ గీతలతో పాటు మోహన్, పుష్పలత కూడా నటిస్తున్నారు.


మార్చి 20 నుండి షూటింగ్ ప్రారంభం అయ్యే ఈ చిత్రానికి మాటలు, పాటలు: గోపీ, సంగీతం: రమేష్‌నాయుడు, నిర్మాత, దర్శకుడు, ఛాయాగ్రహకుడు : జానకి రామ్.

## ఇంకా తెలవారదేమి?

"పునాదిరాళ్ళు" దర్శకుడు జి రాజ్‌కుమార్ స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో అభ్యుదయ ఆర్ట్ క్రియే

దుక్కిపాటి మధుసూదనరావుతో రచయిత ముళ్ళపూడి వెంకటరమణ.





ఫిబ్రవరి 1న మద్రాసు హోటల్ సవేరాలో జరిగిన శ్రీశ్రీ సత్కార సభలో ప్రసంగిస్తున్న ఎన్.టి.ఆర్, వేదికపై విశ్వేశ్వరరావు, డి.వి.ఎస్. రాజు

షన్స్‌వారి "ఇంకా తెలవారదేమి" చిత్రం పాటల రికార్డింగ్ ఫిబ్రవరి 17వ తేదీన వాహినీ రికార్డింగ్ థియేటర్‌లో జరిగింది.

త్వరలో నటీనటులను ఎన్నిక చేసుకొని మార్చి 1నుండి శింగరాయకొండ పరిసర ప్రాంతాలలో షూటింగ్ ప్రారంభించే ఈ చిత్రానికి మాటలు:బొల్లిముంత రామకృష్ణ; పాటలు;డా॥ సి నారాయణ రెడ్డి, గోపి, మైత్రేయ, రాజ్ కుమార్, కెమెరా: వి. యస్. ఆర్. కృష్ణారావు. సంగీతం: ప్రేమ్‌జీ, ఆర్ట్: రంగారావు, ప్రొడక్షన్ కంట్రోలర్ : ధృవకుమార్ కో డైరక్టర్: చంద్ర, స్క్రీన్‌ప్లే దర్శకత్వం : గూడపాటి రాజ్ కుమార్, నిర్మాతలు: బి పుల్లయ్య, ఎస్. సత్యం.

## పగబట్టిన సింహం

చంద్ర సినీ ఆర్ట్స్ "పగబట్టిన సింహం" చిత్రం దాదాపు పూర్తి అయింది.

మార్చిలో ప్యాచ్‌వర్క్, డబ్బింగ్ తదితర కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఏప్రిల్ మాసాంతానికిగానీ మే మొదటివారంలో గానీ విడుదలవుతుందని నిర్మాణ సారధి ఎన్. వి. సుబ్బరాజు తెలియచేసారు.

హీరో కృష్ణ ఉగ్రవాది, లాయర్, పోలీస్ ఆఫీసర్‌గా మూడు భూమికల్ని పోషిస్తున్న ఈ వర్ణచిత్రంలో ఉగ్రవాద పాత్రకు ప్రభ: లాయర్ కి జోడీగా జయప్రద, పోలీస్ ఆఫీసర్‌కు జంటగా గీత కథానాయికలు కాగా, సత్యనారాయణ; నాగభూషణం; అల్లురామలింగయ్య; భీమరాజు; జగ్గారావు; సారధి; ప్రసాద్‌బాబు; సి. హెచ్. కృష్ణమూర్తి; గరగ; జ్యోతిలక్ష్మి; పుష్పలత ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.

పూర్తియాక్షన్, సెంటిమెంట్ కథాగమనంతో రూపుదిద్దుకున్న ఈ వర్ణచిత్రానికి మాటలు : మోదుకూరి జాన్సన్, సంగీతం: సత్యం, ఛాయ : యస్.యస్. లాల్ కళ: బి. చలం, కూర్పు : నాయని మహేశ్వరరావు, సహకారదర్శకులు : రాధారెడ్డి, నాగేశ్వరరావు, నరసింహరాజు; ప్రొడక్షన్ : ధృవకుమార్, ముఖ్య సాంకేతిక వర్గం

కథ సమర్పణ—నిర్మాణ సారధ్యం : యస్. వి. సుబ్బరాజు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం : పి. చంద్రశేఖరరెడ్డి, నిర్మాత : కలిదిండి విశ్వనాథరాజు.

## రాధాకళ్యాణం వంద రోజులు

బాపు దర్శకత్వంలో – శ్రీ సారథీ స్టూడియోస్ పతాకంపై జి. డి. ప్రసాదరావు, పి. శశిభూషణ్ నిర్మించిన "రాధాకళ్యాణం" శతదినోత్సవ వేడుకలు మార్చి 14 న విజయవాడ అలంకార్ థియేటర్‌లో జరుగుతాయి.

హీరో కృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసే ఈ శతదినోత్సవ వేడుకల్లో కమలహాసన్ చిత్రంలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు మెమెంటోలు అందచేస్తారు.

## మనసా కవ్వించకే

సుప్రభాతా ఆర్ట్ పతాకంపై కె. సాంబశివరావు, ఎ. జగన్నాథరావు నిర్మిస్తున్న 'మనసా కవ్వించకే!' చిత్రం నిర్మాణం పూర్తయింది.

శ్రీధర్, సంగీత, గిరిబాబు, శుభ, నరసింహరాజు, కవిత, రావికొండలరావు రాళ్ళపల్లి, జయభాస్కర్, కాకరాల, పొట్టి ప్రసాద్, రాంబాబు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జె వి. రాఘవులు, కెమెరా: ఆర్. మధుసూదన్, ఎడిటింగ్ : వెంకటరత్నం, నిర్వహణ: పొట్టి నరసింహారావు.

మార్చిలో విడుదలకు సిద్ధమవుతున్న ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: గోపి.

### సినిమాపత్రిక పజిల్—1 కరెక్ట్ సొల్యూషన్.

| చిత్రం. | నటీనటులు. | చిత్రం. | నటీనటులు. |
|---|---|---|---|
| ①. కల్యాణి. | మురళీమోహన్. | ②. దీపం | అక్కినేని. |
| ③. కిరాయిరౌడీలు. | మోహన్‌బాబు. | ④. జయసుధ | దాసరి. |
| ⑤. అద్దాలమేడ. | గీత. | ⑥. సుబ్బారావుకి కోపంవచ్చింది | వీరభద్రరావు. |
| ⑦. జయసుధ. | దాసరి. | ⑧. మధురస్వప్నం | జయప్రద. |
| ⑨. కిరాయిరౌడీలు. | ప్రభాకర రెడ్డి. | ⑩. మధురస్వప్నం | గిరిబాబు. |

### సినిమాపత్రిక సినిమాపజిల్ నెం-1కి ఆల్ కరెక్ట్‌గా రాసినవారు.

①. పి. ధనంజయరావు. (రాజమండ్రి). ②. కె. వెంకటేశ్వర్లు (విశాఖపట్నం). ③. డి. సూర్యప్రకాష్. (కాకినాడ). ④. పి. సుందరరామమూర్తి. (విజయవాడ.) ⑤. కె. సుమలత. (విజయవాడ.) ⑥. డి. మంగతాయారు (కరీంనగర్.) ⑦. ఎస్. మనోజ్ కుమార్. (నిజామాబాద్).

దేవన్, ఛాయ: రావ్, కూర్పు: కృష్ణ, కళ: బి. యస్. కృష్ణ, సహకార దర్శకత్వం: పి. సురేష్.

## న్యూస్ రీల్

క్రమం ఫిబ్రవరి 18వ తేదీ ఉదయం విజయాగార్డెన్స్ డీలక్స్ థియేటర్ లో విరాడంబరంగా ప్రారంభమైంది. చక్రవర్తి స్వరకల్పనలో వేటూరి రాసిన

## దాసరి కథలో చంద్రమోహన్

దాసరి నారాయణరావు కథ-చిత్రానువాదం నిర్వహిస్తున్న శాయికృష్ణ ఆర్ట్ ఫిలింస్ తొలి చిత్రానికి యం యస్ కోటారెడ్డి దర్శకత్వం వహిస్తారు.

చంద్రమోహన్ కధానాయకుడిగా నటించే ఈ చిత్రం షూటింగ్ మార్చి 20 నుండి ఏప్రిల్ 8 వరకు జరిగే ఒకే షెడ్యూలుతో పూర్తవుతుంది.

రమేష్ చంద్ర ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం - సత్యం - మాటలు: కాశీ విశ్వనాథ్.

## రాముడుకాదు కృష్ణుడు

రాముడిగా, కృష్ణుడిగా డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు ద్విపాత్రాభినయం చేసే లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ వారి వినూత్న సాంఘిక వర్ణ చిత్రం మార్చి 24న హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రారంభం అవుతుంది.


అక్కినేని సరసన ఇద్దరు జయలు కధానాయికలుగా నటించే రాముడుకాదు కృష్ణుడు చిత్రానికి కథ, మాటలు, పాటలు, చిత్రానువాదం, దర్శకత్వం: దాసరి నారాయణరావు నిర్వహిస్తున్నారు.

శ్రీమతి యస్.ఆర్. అనూరాధాదేవి నిర్మించే ఈ చిత్రంలోని మూడు పాటలు చక్రవర్తి సంగీత దర్శకత్వంలో మార్చి మొదటి వారంలో రికార్డింగ్ చేస్తారు.

## కృష్ణ హీరోగా లంకె బిందెలు

యూనివర్సల్ ప్రొడక్షన్స్ పతాకంపై ఎం. బాలకృష్ణ విజయ నిర్మల దర్శకత్వంలో నిర్మించే చిత్రంలో కృష్ణ, శ్రీదేవి, సత్యనారాయణ, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, నూతన్ ప్రసాద్, గుమ్మడి, కవిత, సంగీత, రూప్నీ, నిర్మల ముఖ్య పాత్రలు పోషిస్తారు.

డి. వి. నరసరాజు మాటలు సమకూరుస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రాజన్ నాగేంద్ర కెమెరా: వి.యస్.ఆర్ స్వామి స్క్రీన్ ప్లే-దర్శకత్వం: విజయ నిర్మల. ఆగష్టునుండి షూటింగ్ ప్రారంభం అవుతుంది



'టింగురంగడు' షూటింగ్‌లో కథానాయకుడు చిరంజీవికి సూచనలిస్తున్న దర్శకుడు టి. యల్. వి. ప్రసాద్

## టింగురంగడు రికార్డింగ్

అనిల్ ప్రొడక్షన్స్‌వారి చిత్రం 'టింగురంగడు' రికార్డింగ్ కార్యక్రమం ...

సిగ్గుసిగ్గుసిగ్గు సిగ్గు చింతామణీ చింకాయపచ్చడై నకాంతామణీ తగ్గుతగ్గుతగ్గుతగ్గు భామామణీ- అన్న పాటను రాజా అనే నూతన గాయకుడు పాడగా తొలి పాటగా రికార్డు చేశారు. అదేరోజు వేటూరి వ్రాసిన మరోగీతం.

మత్తు మత్తుగా హత్తుకోమరి
ఒంటి గుంటి ఒప్పుకోమరి

పి. సుశీల, రాజా పాడగా రికార్డు చేశారు.

ఫిబ్రవరి 19వ తేదీ ఉదయం పాండీ బజారులోని ఒక బట్టల దుకాణంలో చిరంజీవి మీద తొలి షాటును తీశారు యువ దర్శకులు టి. ఎల్. వి. ప్రసాద్.


రెండవ షెడ్యూలు మార్చి 12 నుండి 23 వరకూ, మూడవ షెడ్యూలు ఏప్రిల్ 22 నుండి మే 5 వరకూ జరుగుతుంది అని నిర్మాత తాతినేని ప్రకాశరావు తెలియజేశారు.

—విజెయ్

* * *

అక్కినేని, జయసుధ, అల్లు రామలింగయ్య 'గోపాలకృష్ణుడు'





శోభన్, లక్ష్మి 'ప్రేమమూర్తులు'

## ప్రేమమూర్తులు చిత్రీకరణ

శ్రీ రాజ్యలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ పతాకంపై మిద్దే రామారావు ఏ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో నిర్మిస్తున్న తాజా చిత్రానికి 'ప్రేమమూర్తులు' అని పేరుపెట్టారు.

శోభన్‌బాబు, లక్ష్మి, రాధ, మురళీమోహన్, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, నూతన్‌ప్రసాద్, హేమసుందర్, మల్లాది ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి భీశెట్టి కధను, సత్యానంద్ మాటలను సమకూర్చారు.

మార్చిలో పాటల చిత్రీకరణ పూర్తిచేసి, మేలో ప్రేమమూర్తులు చిత్రాన్ని విడుదలచేయాలని నిర్మాత మిద్దే రామారావు నిర్ణయించారు.

ఈ చిత్రానికి సంగీతం: చక్రవర్తి, ఆర్ట్: సాయికుమార్, కూర్పు: డి. వెంకటరత్నం. ప్రొడక్షన్: కె. ఎల్. ఎన్. శాస్త్రి, కో-డైరెక్టర్: ఎన్. చక్రవర్తి, స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: ఎ. కోదండరామిరెడ్డి, నిర్మాత: మిద్దే రామారావు.

## అల్లుళ్లొస్తున్నారు

చంద్రమోహన్, చిరంజీవి, సులక్షణ, గీత, గిరిబాబు, చలం, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, విజయలక్ష్మి, ఝాన్సీ, స్మిత నటించిన బి. ఆర్. ప్రొడక్షన్స్ "అల్లుళ్లొస్తున్నారు" చిత్రాన్ని మార్చిలో విడుదలచేయాలని నిర్మాత కిలారు బాబూరావు సంకల్పించారు.


కె. వాసు దర్శకత్వంలో పి. వి. సుబ్బారావు సమర్పిస్తున్న ఈ వర్ణ చిత్రానికి మాటలు: సత్యానంద్, సంగీతం: కె. వి. మహ



చిరంజీవి, గీత 'అల్లుళ్ళొస్తున్నారు'

# రమణమూర్తి క్రచ్ కాళ్ళు

నటుడు రమణమూర్తి ఒక తెలుగు చిత్రం ఔట్ డోర్ షూటింగ్‌లో పాల్గొనేందుకు కడపకు వెళుతున్న సమయంలో జీప్ యాక్సిడెంట్ జరిగింది. చాలాకాలం హాస్పిటల్లో వుండి,



కోలుకున్న తర్వాత డాక్టర్ సలహాపై క్రచ్ కాళ్ళను ఉపయోగించవలసి వచ్చింది.

కాలి గాయం పూర్తిగా నయమయిన తర్వాత వాటిని భద్రంగా ఇంట్లోనే దాచివుంచారు. ఆ క్రచ్ కాళ్ళతో ఒక చిత్రంలోనైనా నటించాలనే కోరిక వున్న రమణమూర్తి 'ప్రేమనాటకం' చిత్రంలో పక్షవాతం వచ్చిన పాత్ర ధరించినపుడు క్రచ్ కాళ్ళతో నటించి తన కోరిక తీర్చుకున్నారు.

ఈమధ్య కాలంలో కొందరు మిత్రులకు కూడా క్రచ్ కాళ్ళను అవసరాలకు కూడా ఎరువిచ్చారు.

ఈమధ్య దర్శకుడు శ్రీ విశ్వనాధ్ కాలు ఫ్రాక్చర్ అయినపుడు కూడా రమణమూర్తి యిచ్చిన క్రచ్ కాళ్ళను కొంత కాలం ఉపయోగించారు. -శరత్ ❀


బాపు రమణీయ రూపకల్పన

ఉగాది కార్డులు

SA-SUC/82-6



## వినియోగదారులకు సెట్‌లు

| | | |
|---|---|---|
| బాపుసెట్ (5 కార్డులు) | రు. | 9-00 |
| బాపుడబుల్ సెట్ (10 కార్డులు) | రు. | 16-00 |
| ఎసార్టెడ్ సెట్ (6 కార్డులు) | రు. | 8-00 |
| ఉగాది సెట్ (11 కార్డులు) | రు. | 15-00 |

## డీలర్లకు సెట్‌ల సౌకర్యం

| | | |
|---|---|---|
| బాపుసెట్ 60 కార్డులు | రు. | 65-00 |
| ఎసార్టెడ్ సెట్ 72 కార్డులు | రు. | 65-00 |
| ఉగాది సెట్ 132 కార్డులు | రు. | 120-00 |


మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌లుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి. లేదు.


**Cards Crafts Classics**
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002






Edited and published by T. Chandrasekhar Reddy, on behalf of Deccan Chronicle from 36, Sarojini Devi Road, Secunderabad — 3.
Printed at Shilpi Graphics Pvt. Ltd., Secunderabad — 500 003.


శంకరాభరణం నేను
ఒక్క మంచి
కూడా నటించలేదు. నిజంగా
నన్ను ఇది ఎంతో ఆశ్చర్యం
కలిగించిన సంఘటన తెలుసా
పూర్ణిమా !?
జంధ్యాల ముద్ద మందారం
తర్వాత నాకు ఏవీ మంచి
సినిమాల్లో ఆఫర్లు రాలేదు !
ఎన్నో మంచి చిత్రాల్లో
ఆఫర్లు వచ్చాయి.
వాటినన్నిటిని
వదులుకున్నాను !
కానీ మనం అంతా ఇలా 'అనంతరాగాలు'
చిత్రంలో ఒకటిగా కలిసి నటించడం మన అదృష్టం సుమా!
అవునవును నిజంగా
ఇది మనకి అదృష్ట
కానీ నాకు మళయాలంలో చాలా మంచి పేరొచ్చిందిలే ఇంకా చాలా చిత్రాలు మళయాల
నేను నటించినవి విడుదలకు సిద్ధంగా వున్నాయి తెలుసా ! తమిళంలో కూడా అంతే !
అబ్బ! ఏంటే మీ పాడుగోల
ఎవరో మనల్నందర్నీ
అందంగా ఫొటో తీస్తున్నట్టు
న్నారు ! అటు చూడండి !
ఇక అర్థమయిందిలే నీ బాధ !
శంకరాభరణంలో లాంటి పాత్ర కోసం
రోజుకో దేవుడికి మొక్కు కుంటున్నావా,
ఏంటి !
పనిలో పని,
మంచి పాత్రలు
వచ్చేట్టు మొక్కు


ANDHRA BHOOMI CINEMA PATRIKA Regd. No: H/SD-89
13.3.1982
వెల రూ. 1-25
ఆంధ్రభూమి
సినిమా పత్రిక